



www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 26 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 266 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ప్రేమోన్మాది వేధింపులు

యాసిడ్ తాగి డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య



# మాది పేదల సంక్షేమ ప్రభుత్వం

### మెదక్ చర్చి తెలంగాణకే గర్వకారణం

### ఆకలి తీర్చిన ఆలయ స్ఫూర్తిగా పథకాల అమలు

### ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన, క్రైస్తవులకు ప్రాధాన్యం

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మెదక్, డిసెంబర్ 25 (అక్షరం న్యూస్)**

క్రిస్మస్ పర్వదాన్ని పురస్కరించుకుని మెదక్ సీఎస్ఐ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రేవంత్



### బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి

# నోటీసులు



**హైదరాబాద్, డిసెంబర్ 25 (అక్షరం న్యూస్)**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ( మాసబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈనెల 27న ఉదయం 10 గంటలకు పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాలని పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడంటూ గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కౌశిక్ రెడ్డితో పాటు 20 మంది అనుచరులను నిందితులుగా పోలీసులు చేర్చారు. సీఎం రేవంత్ రెడ్డి, ఐజీ శివధర్ రెడ్డి తన ఫోన్ టాప్ చేస్తున్నారంటూ ఫిర్యాదు చేయడానికి వచ్చిన సమయంలో సీఐతో కౌశిక్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. ఈ కేసులో కౌశిక్ రెడ్డిని డిసెంబర్ 6న పోలీసులు అరెస్ట్ చేశారు. కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందుహాజరు పరిచినప్పుడు ఆయనకు కోర్టు వెంటనే బెయిల్ మంజూరు చేసింది. అయితే ఈనెల 27న మరోసారి వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని మాసబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. మాసబ్ ట్యాంక్ పోలీసుల ముందు హాజరుకావాలని ఆదేశించారు.

# శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల సాయం.

### ప్రకటించిన అల్లు అరవింద్..

**హైదరాబాద్, డిసెంబర్ 25 (అక్షరం న్యూస్)**



సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్ ను పరామర్శించారు నిర్మాత దిల్ రాజు, అల్లు అరవింద్, పుష్ప ప్రొడ్యుసర్ ఎలమంచిలి రవి. అనంతరం బాలుడు శ్రీతేజ్ తండ్రికి ధైర్యం చెప్పిన నిర్మాతలు.. అతడి కుటుంబానికి రూ.2 కోట్లు పరిహారం అందజేస్తున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. ప్రస్తుతం కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు శ్రీతేజ్. అల్లు అర్జున్ తరపున రూ.1 కోటి, పుష్ప 2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

బుధవారం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవిశంకర్ తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలుడు తండ్రి భాస్కర్ తో మాట్లాడి అతడికి ధైర్యం చెప్పారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్లు సాయం చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మైత్రీ మూవీస్ సంస్థ భారీ మొత్తంలో ఆర్థిక సహాయం చేసిన సంగతి తెలిసిందే.

### కెనడా కాలేజీలపై

# ఈడీ దర్యాప్తు

### మహారాష్ట్ర, గుజరాత్‌లోని 8 చోట్ల సోదాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 25: కెనడా సరిహద్దుల మీదుగా అమెరికాలోకి భారతీయులను అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంపై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఇందులో కొందరు భారత్‌కు చెందిన వ్యక్తులు, సంస్థలతో పాటు కెనడాలోని కొన్ని కాలేజీల పాత్ర ఉందని చెబుతోంది. గుజరాత్‌లోని డిగుంచా గ్రామానికి చెందిన నలుగురు సభ్యుల కుటుంబం 2022 జనవరి 19న కెనడా-అమెరికా సరిహద్దును అక్రమంగా దాటడానికి ప్రయత్నించింది. అక్కడ చలి తీవ్రతకు తట్టుకోలేక వారంతా మృత్యువాత పడ్డారు. ఈ కేసులో భవేశ్ అశోక్‌భాయ్ పటేల్‌తో పాటు మరికొందరిపై



# పోస్టు పెట్టారో తాట తీస్తాం

హైదరాబాద్ : సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా తప్పుడు సమాచారం పోస్టుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ నగర పోలీసులు హెచ్చరించారు. ప్రజలను అపోహలకు గురిచేసేలా వీడియోలు పోస్టు చేస్తే ఊరుకునేది లేదని చెప్పారు.

సినీనటుడు అల్లు అర్జున్ రాకముందే తొక్కిసలాట జరిగినట్లు కొందరు తప్పుడు వీడియోలు పోస్టు చేసిన అంశం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఘటనపై విచారణ క్రమంలో తెలిసిన నిజాలను వీడియో రూపంలో పోలీసు శాఖ ఇప్పటికే ప్రజల ముందు ఉంచిందని స్పష్టం చేశారు.




### ఆ సాన్నిహిత్యం, ఆ ప్రేమ

# నా అదృష్టం..

### అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుని ప్రధాని మోదీ భావోద్వేగం!



డిసెంబర్ 25న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి. ఈ ప్రత్యేక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన పద్యాల్లోని బోల్డ్ లైన్లను గుర్తు చేసుకున్నారు. నేనెందుకు బతికాను, మంచి మనసుతోనే చనిపోతాను.. మళ్లీ వస్తామో.. రామూ తెలియని ఈ ప్రయాణానికి ఎందుకు భయపడాలి? అటల్ జీ ఈ మాటలు ఎంత ధైర్యంగా, ఎంత బలం ఉన్నాయి? అటల్ జీ మార్చ్‌కు భయపడలేదు. అలాంటి వ్యక్తిత్వం గల ఆయన ఎవరికీ భయపడలేదు.

ఆయన ఎప్పుడు చెప్పేవారు, జీవితం ఈరోజు ఇక్కడితో ఆగిపోదు.. సంచార శిబిరంలాంటిది. రేపు ఎక్కడికి పోతుందో, రేపటి ఉదయం ఎవరికి తెలుసు? ఈరోజు ఆయన మనమధ్య ఉండి ఉంటే తన పుట్టిన రోజున కొత్త ఉషస్సును చూసేవాడిని అంటూ ప్రధాని మోదీ భావోద్వేగంగా రాసుకున్నాడు. అతను నన్ను పిలిచి అంక్వార్‌లో కూర్చోబెట్టిన ఆ రోజు నేను మర్చిపోలేను. ఆ తర్వాత వీపుపై బలంగా కొట్టారు. మోదీపై వాజ్‌పేయికి ఉన్న ప్రేమను గుర్తు చేసుకుంటూ, ఆ ఆప్యాయత.. ఆ ప్రేమ%ౌ% తన జీవితంలో గొప్ప అదృష్టమని ప్రధాని మోదీ రాశారు.

రాజకీయ అస్థిరత సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి నోటీసులు

బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మాసబ్‌ట్యాంక్ పోలీసులు కేసు నమోదు చేసి.. విచారణకు రావాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

మాసబ్‌ట్యాంక్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ముందు వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకే కౌశిక్ రెడ్డిపై మాసబ్‌ట్యాంక్ పోలీసులు కేసు నమోదు చేశారు. డిసెంబర్ 6న గచ్చిబౌలిలోని ఇంట్లో ఎమ్మెల్యేను అరెస్ట్ చేసి నేరుగా న్యాయస్థానం ముందు హాజరుపర్చారు. అయితే వెంటనే కౌశిక్ రెడ్డికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. కానీ పోలీసుల విచారణకు సహకరించాలని, పోలీసులు ఈ కేసులో ఎప్పుడు విచారణకు పిలిచినా సహకరించాలని, విచారణకు హాజరుకావాలని గతంలో బెయిల్ ఇచ్చిన సమయంలో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఎల్లుండి మాసబ్‌ట్యాంక్ పోలీసుల ముందు కౌశిక్ రెడ్డి విచారణకు హాజరుకావాల్సి ఉంది.

డిసెంబర్ 4న పాడి కౌశిక్ రెడ్డితో పాటు దాదాపు 20 మంది తన అనుచరులతో కలిసి బంజారాహిల్స్ పీఎస్‌కు వెళ్లారు. అయితే ఎస్‌హెచ్‌వోగా ఉన్న సీఐ రాఘవేంద్ర వేరే పనిమీద బయటకు వెళ్తున్న క్రమంలో సీఐతో ఎమ్మెల్యే వాగ్వాదానికి దిగారు. అంతేకాకుండా సీఐకి సంబంధించిన వాహనాన్ని అడ్డుకోవడమే కాకుండా అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సీఐకు, ఎమ్మెల్యేకు మధ్య కాసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ విషయంలో తన విధులకు ఆటంకం కలిగించారంటూ ఎస్‌హెచ్‌వోగా ఉన్న రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరింత విచారణ కోసం కౌశిక్ రెడ్డికి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. మరోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యేను విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసే అవకాశం ఉంది.

# మాది పేదల సంక్షేమ ప్రభుత్వం

గుర్తుచేశారు. పీసీసీ అధ్యక్షుడుగా ఇక్కడికి వచ్చి ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో ఈ చర్చికి వస్తానని ఆనాడు మాట ఇచ్చానని గుర్తుచేసుకున్నారు.
శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు.
వనదుర్గామాత ఆలయంలో...

కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు.
ఈరోజు ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మెదక్ చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఆ సాన్నిహిత్యం, ఆ ప్రేమ

# నా అదృష్టం..

21వ శతాబ్దపు భారతదేశాన్ని శతాబ్దంగా మార్చడానికి తన %చీణూ% ప్రభుత్వం తీసుకున్న చర్యలు దేశానికి కొత్త దిశను, కొత్త ఊపును ఇచ్చాయని అన్నారు.

1998లో ప్రధానమంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పేయి బాధ్యతలు స్వీకరించినప్పుడు దేశమంతా రాజకీయ అస్థిరత చుట్టుముట్టింది. 9 ఏళ్లలో దేశం నాలుగు సార్లు లోక్‌సభ ఎన్నికలను చవిచూసింది. ఈ ప్రభుత్వం కూడా తమ అంచనాలను నెరవేర్చలేదోనని ప్రజలు అనుమానం వ్యక్తం చేశారు. అటువంటి సమయంలో, అటల్ బిహారీ వాజ్‌పేయి, సాధారణ కుటుంబం నుండి వచ్చిన, దేశానికి స్థిరత్వం, సుపరిపాలన నమూనాను అందించారు. భారతదేశానికి కొత్త అభివృద్ధి హామీ ఇచ్చారు. ఐటీ, టెలికమ్యూనికేషన్ రంగంలో భారత్ పుంజుకుంది.

వాజ్‌పేయి అటువంటి నాయకుడని, ఆయన ప్రభావం నేటికీ స్థిరంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఆయన భావి భారత దార్శనికుడు. ఐటి, టెలికమ్యూనికేషన్ మరియు టెలికమ్యూనికేషన్ ప్రపంచంలో ఆయన ప్రభుత్వం దేశాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లింది. ఆయన హయాంలో సాంకేతికతను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చే పనిని ఎన్డీయే ప్రారంభించింది. భారతదేశంలోని మారుమూల ప్రాంతాలను పెద్ద నగరాలతో అనుసంధానించడానికి విజయవంతమైన ప్రయత్నాలు జరిగాయి.

వాజ్‌పేయి హయాంలో ప్రారంభించి దేశంలోని మెట్రోపాలిటన్ నగరాలను అనుసంధానం చేసిన బంగారు చతుర్భుజి పథకం ఇప్పటికీ ప్రజల జ్ఞాపకాల్లో చెరగనిదని ప్రధాని మోదీ అన్నారు. స్థానిక కనెక్టివిటీని పెంచడానికి, %చీణూ% సంకీర్ణ ప్రభుత్వం కూడా ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన వంటి కార్యక్రమాలను ప్రారంభించింది. ఢిల్లీ మెట్రో ఆయన హయాంలో ప్రారంభమైంది. మన ప్రభుత్వం నేడు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా విస్తరిస్తోంది. అటువంటి ప్రయత్నాల ద్వారా, వాజ్‌పేయి ఆర్థిక పురోగతికి కొత్త బలాన్ని అందించడమే కాకుండా, సుదూర ప్రాంతాలను ఒకదానితో ఒకటి అనుసంధానించడం ద్వారా భారతదేశ ఐక్యతను కూడా బలోపేతం చేశారని మోదీ కొనియాడారు.

# అందరూ అంబేడ్కర్ ఆరాధకులే!

డిసెంబరు 17న రాజ్యసభలో హెూం మంత్రి అమిత్ షా, కాంగ్రెసుని ఎద్దేవా చేస్తూ, "అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్!' అనడం ఇప్పుడు కొందరికి ఒక ఫ్యాషన్ అయింది. అదే, దేవుడి పేరుని అన్నిసార్లు పలికితే, ఏడు జన్మలవరకూ ('సాత్ జనమ్ తక్') వాళ్ళకు స్వర్గం దొరుకుతుంది" అన్నాడు! దానికి నిరసనగా ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, "అమిత్ షా, అంబేడ్కర్‌ని ('అంబేడ్కర్ ఏమన్నా దేవుడా, అన్నిసార్లు అనడానికి?' అనే అర్థంతో) అవమానించాడు కాబట్టి, ఆయన క్షమాపణ చెప్పాలి! అమిత్ షా, మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలి! ప్రధానమంత్రి ఆయన్ని మంత్రిగా తీసివెయ్యాలి!" అని ప్రదర్శనలు చేశారు. కాంగ్రెసు వారి నిరసనలకి వ్యతిరేకంగా, బీజేపీ ఎంపీలు కూడా పోటీ ప్రదర్శనలు చేశారు. ఈ రెండు పార్టీలూ, వాటి మిత్రపక్షాలూ చేసిన, చేస్తున్న వాదనలు ఇలా ఉన్నాయి:

"అంబేడ్కరు రాజ్యాంగశిల్పి! ఆయన్ని మీరు (బీజేపీ) అవమానించారు. అసలు మీకు రాజ్యాంగం మీద నమ్మకమే లేదు. మీ నమ్మకమంతా మనుస్మృతి మీదే! ఆ మనుస్మృతి పుస్తకాన్ని అంబేడ్కరు, 1927 డిసెంబరు 20న తగలపెట్టేశాడు. 1949 డిసెంబరులో, మీ ఆరెస్సెస్ వాళ్ళూ, హిందూమహాసభ వాళ్ళూ, అంబేడ్కరు దిష్టిబొమ్మని తగలబెట్టారు. అంబేడ్కరు రాసిన రాజ్యాంగం అంతా విదేశీయమైనదని దాన్ని ఖండించారు. మీ పదేళ్ళ పాలనలో, ఎస్సీల మీదా, ఎస్టీల మీదా 30 వేల, 4 వందల దాడులు జరిగాయి. అంబేడ్కర్ పెట్టిన రిజర్వేషన్లని క్రమంగా రద్దు చెయ్యాలని కుట్ర పన్నుతున్నారు." ఈ రకంగా సాగింది కాంగ్రెస్ వాదన!

%ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

"అంబేడ్కర్‌ని కాంగ్రెస్ గతంలో రెండుసార్లు ఎన్నికల్లో ఓడించింది. 'భారత రత్న' లాంటి అత్యున్నత బిరుదుల్ని మీ కుటుంబ సభ్యులకే మీరే ఇచ్చుకున్నారు గానీ, మహా మేధావి అయిన అంబేడ్కరుకి ఇవ్వలేదు. 1990లో, వీపీ సింగ్ ప్రభుత్వం మా పార్టీ మద్దతుతో నడుస్తూ, ఆ గొప్ప బిరుదుని అంబేడ్కరుకి ఇచ్చింది. అప్పట్లో, కర్ణాటకలో ఐదేళ్ళపాటు జరిగిన మీ పాలనలో ఎస్సీ, ఎస్టీల మీద దాదాపు తొమ్మిదివేల దాడులు జరిగాయి. 1940లో అంబేడ్కరు, పాకిస్తాన్ గురించి రాస్తూ, 'ఇస్లాం మతం%-% మనుషుల్ని ముస్లింలుగానూ, ముస్లింలు కాని వారుగానూ విభజిస్తుంది' అని విమర్శించాడు. మీరేమో, ఓట్లకోసం మమ్మల్ని మతతత్వవాదులుగా విమర్శిస్తూ, హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలను బుజ్జగిస్తున్నారు. 1939లో అంబేడ్కరు, ఆరెస్సెస్ ఆఫీసుని సందర్శించి, వారి శాఖల్లో, కుల వివక్షలేదని గమనించి ప్రశంసించాడు." ఇది బీజేపీ వాదం!

ఈ రకంగా, రెండు ప్రధాన పార్టీల కూటములూ పరస్పరం%-% అంబేడ్కరుని మీరు అవమానించారంటే.. కాదు మీరు అవమానించారని, ఒకరినొకరు పరుషపదాలతో వాదులాడుకున్నారు. ఇంగ్లీషూ, హిందీ టీవీల డిబేట్లలో, రెండు కూటముల మేధావి సమర్థకులు కూడా గొంతులు చించుకుని, 'అంబేడ్కర్ ఆశయాలను ఆచరించేది మేమంటే, మేము' అని పోటీలు పడి చెప్పుకున్నారు. కానీ, కొన్ని వాదనలకు ఇరు పక్షాలూ జవాబులు చెప్పలేకపోతున్నాయి. అయినా, కొన్నిటికి చరిత్రనించీ ఆధారాలను చూపుతున్నారు. ఉదాహరణకి, 1949 సెప్టెంబరు 7న, తనని కలిసిన ఆనాటి ఆరెస్సెస్ అగ్రనాయకుడైన గురు గోల్వాల్కర్‌తో అంబేడ్కరు ఏమన్నాడో కాంగ్రెస్ సమర్థకులు ఆ మాటల్ని కోట్ చేశారు. "ఆరెస్సెస్ ఒక విషవృక్షం లాంటిది. అది పీష్వాల పాలనని కలగంటున్నది! నేను దానితో ఉండడం సాధ్యం కాదు" అని అంబేడ్కరు అన్నాడని పాత పుస్తకాల నుంచీ, బీజేపీ వ్యతిరేకులు రుజువు చూపుతున్నారు!

కొందరు కొన్నిటికి ఏ ఆధారాలూ చూపకుండా మాట్లాడుతున్నారు. ఆరెస్సెస్‌లో, కుల వివక్ష లేదని అంబేడ్కర్ మెచ్చుకున్నాడనే దానికి, బీజేపీ సమర్థకులు తారీకులూ దస్తావేజులూ చూపలేదు! రెండు పార్టీలూ చేసిన వాదనలలోనూ, కొన్నిటిని చెప్పి, కొన్నిటిని మరుగుపరిచీ చేసిన వాదనలు కూడా ఉన్నాయి. ఉదాహరణకి, 'పాకిస్తాన్ లేదా దేశ విభజన' అనే పుస్తకంలో (సంపుటి%-%8, పేజీ%-%358), అంబేడ్కరు ఇస్లాం గురించి చేసిన విమర్శ గురించి మాత్రమే మాట్లాడి, అదే పుస్తకంలో అంబేడ్కరు హిందూమతం గురించి విమర్శ చేసినా, దాని గురించి బీజేపీ వారు మాట్లాడడం లేదట! ఇది, కాంగ్రెస్ వారి విమర్శ.

"హిందువులు ఏమన్నా చెప్పనీ, హిందూ మతం అనేది స్వేచ్ఛా, సమానత్వమూ, సోదరభావమూ అనే వాటికి వ్యతిరేకమైనదే. ఆ రకంగా, అది ప్రజాస్వామ్యంతో పొసగదు (ఇన్ కంపాటిబుల్)" %-% ఈ మాటలు అంబేడ్కరు అన్నాడని బీజేపీ వ్యతిరేకులు చూపే రుజువులు.

ఈ కూటములు రెండింటిలోనూ, అంబేడ్కర్ పట్ల చూపే ఆరాధనాభావం గురించి రకరకాల వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. ఆ రెండు పార్టీల ఆరాధనా ప్రకటనలూ నిజం కావనీ, ఏ రాజకీయ పక్షమూ, ఆయన ఆశయాల ప్రకారం నడవడం లేదని, కొందరు మేధావుల అభిప్రాయం. రెండు పార్టీలూ కూడా, రాజకీయ అవకాశవాదాలతో ఉన్నాయని కూడా ఆ మేధావుల అభిప్రాయం. దళిత ఓటర్లకి ఆరాధ్యదైవమైనవాడిగా ఉన్న అంబేడ్కర్‌ని స్వంతం చేసుకుంటే, దాని వల్ల దళిత ఓట్లన్నీ ఎక్కువ శాతం తమకు పడతాయనేది పార్టీలకు తక్షణ ఎత్తుగడ అని మరో అభిప్రాయం.

ఇక్కడ ఎవరికైనా ఒక ప్రశ్న వస్తుంది. రావాలి. అధికారం కోసం తీవ్ర ఘర్షణపడే రెండు పార్టీలు, ఒకే వ్యక్తిని 'నా వాడు' అంటే, 'నా వాడు' అని పోటీలు పడి చెప్పుకుంటున్నారంటే, దానికి అర్థం ఏమిటై ఉంటుంది? ఆ వ్యక్తికి ఉన్న భావజాలంలో ఏదో ఒక అంశమో, కొన్ని అంశాలో, ఇరుపక్షాలకూ అవసరమైనవై, అంగీకారమై ఉండివుంటాయి. ఉదాహరణకి%-% ఈ విషయంలో కాంగ్రెస్ సంగతి చూద్దాం. 1945 జూన్‌లో అంబేడ్కరు ఒక పెద్ద పుస్తకం రాశారు. ఏమనీ? "కాంగ్రెస్సూ, గాంధీ, అస్పృశ్యులకు ఏమి చేశారు?" అని అద్భుతంగా విమర్శిస్తూ రాశారు అంబేడ్కరు. అది రాసిన రెండేళ్లకే ఆంబేడ్కరుని గాంధీ సలహా మీద నెహ్రూ ఆహ్వానించగా, అప్పటిదాకా తను కాంగ్రెస్ మీద చేసిన విమర్శని పక్కన పెట్టి అంబేడ్కర్, కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా చేరారు. చేరిన కొన్ని వారాలకే, కొత్త రాజ్యాంగం రాయడానికి ఏర్పాటుచేసిన కమిటీకి చైర్మన్‌గా కూడా అయ్యారు. చైర్మన్ హోదాలో 25%-11-%1949న కాంగ్రెస్ పార్టీని అంబేడ్కర్ ఇలా పొగిడారు... "ఈ రాజ్యాంగం పని ఎటువంటి గందరగోళానికీ ఆస్కారం లేకుండా ఒక పద్ధతిలో, ఒక క్రమశిక్షణతో నడవడానికి, రాజ్యాంగ సభలో కాంగ్రెస్ పార్టీ ఉండడమే కారణం. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ వల్లనే, రాజ్యాంగంలో ప్రతీ అధికరణమూ ఎలా ఉంటుందో, ప్రతీ సవరణా ఎలా జరుగుతుందో ఖచ్చితంగా తెలిసేలాగ, డ్రాఫ్టింగ్ కమిటీ ఈ రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టగలిగింది. కాబట్టి, రాజ్యాంగం డ్రాఫ్టు, ఎటువంటి ఆటంకాలూ లేకుండా రావడానికి ఖ్యాతి అంతా కాంగ్రెస్ పార్టీకే చెందుతుంది." ఇంతలా తమ పార్టీని ప్రశంసించిన అంబేడ్కర్‌ని, కాంగ్రెస్ వారు స్వంతం చేసుకున్నారు. తమతో విభేదించి, నాలుగేళ్ళ తర్వాత వెళ్ళిపోయినా అంబేడ్కర్‌ని, 'రాజ్యాంగ శిల్పి' అని పిలుచుకుంటూనే ఉన్నారు! ఆయనకి 'భారత రత్న' ఎందుకు ఇవ్వలేదో మాత్రం చెప్పరు.

ఇకపోతే, బీజేపీకి అంబేడ్కరంటే ఇష్టం ఎందుకూ? హిందూ మతం మీద అంబేడ్కర్ తీవ్రమైన విమర్శలు చేసినప్పటికీ, బౌద్ధమతంలోకి మారినప్పటికీ, కాంగ్రెస్‌తో నాలుగేళ్ళ సంబంధాన్ని తెంచేసుకున్నందుకు బీజేపీకి అంబేడ్కరంటే ఆరాధన.

రెండు పక్షాలూ కూడా రాజ్యాంగం మీద ప్రమాణం చేసేవే కాబట్టి, ఆ రాజ్యాంగాన్ని తయారు చేసిన కమిటీకి చైర్మన్ అయిన అంబేడ్కర్‌ని, లోపల ఎలా వున్నా, నాలిక చివరినించైనా కీర్తిస్తాయి. ఆ రాజ్యాంగం, ప్రధానంగా సంపన్న వర్గాల ప్రయోజనాలను కాపాడేది. ఈ రెండు రాజకీయ పక్షాలేమో, ఆ సంపన్న వర్గాల పక్షాన నిలిచేవే! అట్లాంటి రాజ్యాంగం తయారై, 75 ఏళ్ళు కావచ్చింది కాబట్టి, ఆ సందర్భం పేరుతో, పార్లమెంటులో ఉపన్యాసాల పరంపర సాగింది. ఆ పరంపరలో అంబేడ్కర్‌ని కీర్తించడంతో పాటు, తమ వ్యతిరేక పార్టీని దూషించడం చేశాయి ఆ పార్టీలు.

నిచ్చెన మెట్ల సమాజంలో, శారీరక శ్రమలు చేసే అట్టడుగు కులానికి చెందిన కుటుంబం నించీ, అనేక కష్టాలు పడి, ఉన్నత స్థాయి మేధాశ్రమలు చేసే స్థితికి వచ్చిన ఆనాటి అతి కొద్దిమంది వ్యక్తుల్లో అంబేడ్కరు ఒక ప్రముఖుడు. అనేక సంవత్సరాలు అంటరానికులాల వారి కోసం పాటుబడిన సంస్కర్త ఆయన. ఏ సమాజంలో అయినా, పాలిత వర్గం నించీ వచ్చి పోరాడే ఇలాంటి సంస్కర్తల్ని, పాలక వర్గాలు తమలో ఇముడ్చుకోవడానికి ప్రయత్నిస్తాయి. ఎందుకంటే, అణచివేతకి గురయ్యే ప్రజల ప్రయోజనాలు కాపాడే మేధావికి, పాలకవర్గాలు ఒక ఉన్నత స్థానమూ, గౌరవమూ ఇచ్చినప్పుడు, ప్రజలు ఆ పాలకుల మీద కొన్ని భ్రమలతో ఉంటారు. ప్రజలు ఎంత కాలం భ్రమలలో ఉంటే అంత కాలమూ పాలన సాఫీగా సాగుతుంది. అందుకే, పాలకవర్గ పార్టీలు పోటీలు పడి మరీ అంబేడ్కర్‌ని పొగుడుతాయి. అవి కేవలం పొగడ్తలు మాత్రమే! కుల విధానానికి వ్యతిరేకమైన దృష్టితో మాత్రం కాదు. తమకు అనుకూలమైన రాజ్యాంగం తయారీలో పాల్గొన్నందుకు! ("పాలకవర్గం, పాలిత వర్గపు మేధావుల్ని ఎంత ఎక్కువగానైతే తనలో ఇముడ్చుకుంటుందో, అంత స్థిరంగానూ, అంత ప్రమాదకరంగానూ, దాని పాలన తయారవుతుంది" %-% 'కాపిటల్'లో, మార్క్స్.)



# శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల సాయం.

డిసెంబర్ 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించిన సంగతి తెలిసిందే. అదే ఘటనలో రేవతి కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడిని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు హెల్త్ బులెటిన్స్ విడుదల చేస్తున్నారు కిమ్స్ వైద్యులు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు. ఈ కేసులో అల్లు అర్జున్ ను ఏ11 ముద్దాయిగా చేర్చారు. ఇప్పటికే జైలుకు వెళ్లిన బన్నీ.. మధ్యంతర బెయిల్ పై బయటకు వచ్చాడు. ఈ క్రమంలోనే డిసెంబర్ 24న మరోసారి చిక్కడపల్లి పోలీసులు విచారణకు పిలిచారు.

# ప్రేమోన్మాది వేధింపులు

ప్రేమోన్మాది వేధింపులకు యువతి బలి అయింది.అతడి టార్చర్ భరించలేక యాసిడ్ తాగి డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది.

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లోని న్యూ భవానీ నగర్ లో ప్రేమ పేరుతో నిఖిల్ వేధించడంతో నేడు పూర్ణిమ ఆత్మహత్య చేసుకుంది . దీంతో కుటుంబ సభ్యులు నిఖిల్ పై పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు నిఖిల్ ను అదుపులోకి తీసుకున్నారు.

# కెనడా కాలేజీలపై ఈడీ దర్యాప్తు

మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ముంబై, నాగ్‌పూర్, గాంధీనగర్, వడోదరల్లోని ఎనిమిది ప్రాంతాల్లో ఈ నెల 10, 19 తేదీల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. కెనడియన్ కాలేజీల్లో అడ్మిషన్ల నెపంతో నిందితులు మానవ అక్రమ రవాణాకు పాల్పడే సంస్థలతో చేతులు కలిపి, భారతీయులను కుట్రపూరితంగా దేశ సరిహద్దులు దాటిస్తున్నారని, ఆ తర్వాత కెనడా మీదుగా అక్రమంగా అమెరికాకు తరలిస్తున్నారని వెల్లడించారు. వీరిలో ఒక్కొక్కరి నుంచి రూ.55లక్షల నుంచి రూ. 65లక్షల వరకూ వసూలు చేస్తున్నారని ఈడీ పేర్కొంది. ముందుగా వీరికి కెనడియన్ స్టూడెంట్ వీసా మంజూరు చేస్తారని, వారు ఆ దేశానికి వెళ్లిన తర్వాత అక్కడి కాలేజీలో చేరకుండా సరిహద్దులు దాటి చట్ట విరుద్ధంగా అమెరికాలోకి పోతున్నారని తెలిపింది. విదేశీ వర్సిటీల్లో భారతీయ విద్యార్థులకు అడ్మిషన్లు ఇప్పించడానికి ముంబై, నాగపూర్‌ల్లో రెండు సంస్థలు కమీషన్ ప్రాతిపదికన పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో వారి ప్రమేయంపై దర్యాప్తు చేస్తున్నామని ఈడీ తెలిపింది.

# 'భారత్' బెనెగల్



అది 1975%-%77ల సమయం. ఎమర్జెన్సీ పేరిట అంతవరకూ అనుభవంలో లేని మాంఛి దమన వ్యవస్థ చక్కగా రాజ్యమేలుతున్న కాలంలో 'అంకుర్', 'నిశాంత్' సినిమాలను, తొలి యవ్వనంలో, వెండి తెరపై చూసిన అనుభవం. ఫ్యూడల్ దోపిడీ వ్యవస్థను ఎదిరిస్తూ తిరుగుబాటు అంకురార్పితమై ('అంకుర్'లో), ఆ తిరుగుబాటు తీవ్ర స్థాయికెదిగి సంకెళ్లను తెంపి పారేయగలగడం ('నిశాంత్'లో) ఇతివృత్తంగా సాగే ఈ రెండు చిత్రాల్లో కనిపించిన తెలంగాణ సామాజిక వాస్తవ జీవనం, భౌగోళిక ప్రాకృతిక దృశ్యాల చిత్రీకరణ, నటీనటుల అద్భుతమైన నటన, గొప్ప సాంకేతిక విలువలు%-% మన గురించిన సినిమా ఇలా ఉండడం సాధ్యమేనా అని అచ్చెరువును కలిగించాయి.

ఎవరీ శ్యామ్ బెనెగల్, మన నేపథ్యంతో, మన జీవితాల గురించి ఇంత బలంగా ఎక్కడి నుంచి వస్తున్నాయి ఈ హిందీ సినిమాలు. మనసును తొలిచేసే ఈ కళాత్మకత, ఈ జీవన పరిశీలనం ఏమిటి, ఈ చిక్కని కథా సంవిధానం ఏమిటి అని ఆశ్చర్యం నుంచి బయటపడి కుదురుగా అతగాణ్ణి అర్థం చేసుకోవడానికి చాలా రోజులు పట్టింది. 1981 లోగా 'మంథన్', 'భూమిక', 'కోందురా/అనుగ్రహం', 'జునూన్', 'కల్ యుగ్' వంటి చిత్రాలు వచ్చేస్తూ ఉంటే, ఈ మహాశయుడు తొలి దృశ్యం నుంచి చివరి వరకు ప్రేక్షకుణ్ణి ఎలా కట్టివేస్తున్నాడు, ఎన్ని కొత్త పోకడలు పోతున్నాడుబీ వేరు వేరు ప్రాంతాల్లో, కాలాల్లో అక్కడి సామాజిక, సాంస్కృతిక వాతావరణంలో లీనమై, ఆ స్థానికతను ఇంత చక్కగా, ఒక్కొక్క చిత్రం ఒక్కొక్క శైలిలో ఎలా తెరమీద ఆవిష్కరించేస్తున్నాడుబీ ఎన్నెన్ని కోణాల నుంచి జీవితాన్ని, సమాజాన్ని, వ్యక్తులను పరిశీలించి ఆ వైవిధ్యాన్ని చూపిస్తున్నాడు అని మరింత ఆశ్చర్యపోవడం మిగిలింది.

వ్యాపారాత్మక హిందీ సినిమాలకు ఎదురుగా ధైర్యంగా నిలబడి, మీ గోల మీది, మీతో మాకు గొడవలేదు కాని ఇలా సినిమా తీసి చూపిస్తాము, విజ్ఞత కలిగిన ప్రేక్షకుల మన్ననలు పొందుతాం, జాతీయ అంతర్జాతీయ అవార్డులు, ఖ్యాతి గెలుచుకుంటాం అని ఆర్ట్ (కళాత్మక)/ ప్యారలల్/న్యూ వేవ్ సినిమాకు ఒక దృఢమైన స్థావరాన్ని ఏర్పరచగలిగాడు శ్యామ్ బెనెగల్. ఇటువంటి దర్శకుడు హైదరాబాదులో పెరిగి, చదువుకొని, ఇక్కడి మిశ్రమ సంస్కృతిని బాగా ఒంట పట్టించుకున్నాడు. తెలంగాణ, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ నేపథ్యంగా ఐదు సినిమాలు ('అంకుర్', 'నిశాంత్', 'కోందురా /అనుగ్రహం', 'మండి', 'సుస్మన్'), ఒక టెలివిజన్ సీరియల్ ('అమరావతి కథలు') హిందీలో తీయడం గొప్ప విశేషం.

ఒక మరాఠీ నవల కథను తెలుగు నేపథ్యంలో, వాణిశ్రీ నాయికగా, విశాఖపట్నం దగ్గర తీసిన 'కోందురా' (తెలుగులో 'అనుగ్రహం') దైవిక విశ్వాసాలు సమాజంలో పనిచేసే తీరు గురించి ఇప్పటికీ ప్రేక్షకులకు సవాలుగా నిలిచే సంక్లిష్ట చిత్రం. ఇక మిగతా నాలుగు చిత్రాల గురించి... తెలంగాణ, హైదరాబాదు నేపథ్యంగా వచ్చిన సినిమాల్లో ఇవే ఇప్పటికీ ఉత్తమమైనవని చెప్పడం ఏ మాత్రం సత్య దూరం కాదు. బెనెగల్ దర్శకత్వం వహించిన 24 ఫీచర్ నిడివి గల చలనచిత్రాల్లో గొప్ప కళాత్మక చిత్రాలుగా చిరకాలం నిలిచిపోయే వాటిలో 'నిశాంత్', 'భూమిక', 'జునూన్', 'కల్ యుగ్', 'మండీ, 'త్రికాల్', 'సూరజ్ కా సాత్వాన్ ఘోడా'లను నిశ్చయంగా చెప్పుకోవచ్చు.

ఆయన తీసిన ఫీచర్ చిత్రాలన్నీ ఒక ఎత్తైతే, దాదాపు నాలుగు సంవత్సరాల కాలం వెచ్చించి విస్తృతమైన పరిశోధనల అనంతరం, ఒక ఏడాది పాటు నిర్మించి దూరదర్శన్ కోసం తీసిన 53 భాగాల 'భారత్ ఏక్ ఖోజ్', బృహత్తర చిత్రమాలిక ఒక ఎత్తు. జవహర్‌లాల్ నెహ్రూ 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' పుస్తకం ఆధారంగా, పలు తావుల్లో దానిని దాటిపోతూ, 5000 సంవత్సరాల భారత ఉపఖండ చరిత్రను, బౌద్ధిక, సాంస్కృతిక, కళా వారసత్వాన్ని పరమాద్భుతంగా, విశ్లేషణాత్మకంగా, ధైర్యంగా 53 భాగాలను ఆవిష్కరించారు. నవంబర్ 1988 నుంచి నవంబర్ 1989 దాకా వారం వారం వాటిని చూస్తూ భారతీయ టెలివిజన్ ప్రేక్షకులు కనువిప్పుతో కూడిన గొప్ప మైమరపునకు గురయ్యారు. జీవితంలో ఒక్కసారే ఇటువంటి పనిని చేపట్టడానికి వీలవుతుంది. ఒక అద్భుత సాహస యాత్ర లాంటిది వ్యక్తిగతంగా నాకు 'భారత్ ఏక్ ఖోజ్" అని 1997లో హైదరాబాద్ ఆకాశవాణికి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో బెనెగల్ చెప్పారు.

'ఏమి ఈ నా భారత్?' %-% ప్రతి తరంలోనూ ప్రతి భారతీయుడు ఎదుర్కొనే, ఓ మాటున ఏ మాటునా తెగని ప్రశ్న ఇది. ఆ ప్రశ్నతో మల్లగుల్లాలు పడుతూ జీవితకాలం నిలిచిపోయే అనుభవాన్ని పొందడానికి 'భారత్ ఏక్ ఖోజ్' 53 భాగాలు ఎప్పుడూ పనికివస్తాయి. అంత విలువైన కార్యక్రమాలు అవి. ఆయన మిగతా చిత్రాలను ఈ దృష్టితోనే చూడాలేమో!

ఆరు దశాబ్దాల శ్యామ్ బెనెగల్ సృజనాత్మక జగత్తును గమనించినప్పుడు ఆయనను ఒక శైలికో, ఒక మూసకో, బండ సైద్ధాంతిక కట్టుబాట్లకో పరిమితం చేసి చూడటం ఏ మాత్రం వీలు కాదు. దానికి కారణం చివరి శ్వాస దాకా భూమ్మీద ఉన్న ప్రతి విషయం మీద ఆయనకున్న తీవ్ర జిజ్ఞాస, కొత్త పరిణామాలను ఆహ్వానించే సహృదయ దృష్టి లాంటివి. అంతేగాక ఒక గొప్ప సినీ దర్శకుడికి ఉండాల్సినవన్నీ%-% సృజనాత్మక ధైర్యం, కళాత్మక సమన్వయ శక్తి, అనేకమంది ప్రతిభావంతులను కలుపుకొని వెంట తీసుకువెళ్లే సామర్థ్యం, ఒక కొలిక్కి వచ్చేదాకా ఈ మొత్తం సంక్లిష్ట వ్యవహారాన్ని నడిపి ముగించడం%-% ఆయనకు ఉన్నాయి. అందువల్లే 1970ల నుంచి దాదాపు మూడు దశాబ్దాల పాటు భారతీయ సినీరంగాన్ని, ముఖ్యంగా హిందీ సినీరంగాన్ని ఈ దేశపు అనేకానేక స్థానికతల వైవిధ్యంతో రంగరించి ఆయన ప్రభావితం చేసిన తీరు అసమానమైనది, శాశ్వతంగా నిలిచిపోయేది. అనేక కారణాల వల్ల, జీవితం చివరి రెండు దశాబ్దాల్లో ఆయన తీసిన చాలా చిత్రాల్లో ఆ గొప్పతనం లోపించింది. కళాకారుల జీవితాల్లో ఇటువంటివి సాధారణమే!

# బోడ్డు కృష్ణయ్య, త్రివేణి దంపతుల ఆధ్వర్యంలో బట్టలు, చీరలను పంపిణీ



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ లోని గండగలపాడు గ్రామం లో క్రిస్టమస్ పండుగ సందర్భంగా గ్రామంలోని వికలాంగులు, నిరుపేదలు, వృద్ధులకు, బట్టలు, చీరలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రవాస భారతీయులు దిరిశాల నిర్మలాదేవి జ్ఞాపకార్థం వారి భర్త దీరిశిల దేశాయ్ వారి కుమారుడు వెంకట్రావు, మనవరాలు అఖిల ల సహకారంతో 40 మందికి బట్టలు, చీరలను బోడ్డు కృష్ణయ్య, త్రివేణి దంపతుల ఆధ్వర్యంలో గండగలపాడు లోగల వివిధ చర్చిల్లో పంపిణీ చేశారు

# లక్ష్మీపురంలో చర్చిలకు కేక్‌లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు..



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేసిన క్రిస్టమస్ కేకులు, స్వీట్లను బుధవారం తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. గ్రామంలో ఉన్న మూడు చర్చీ లకు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబుల సీతారామిరెడ్డి, బండి బాలశౌరి ఆధ్వర్యంలో కేకులను పాస్టర్లకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పంపిణీ చేసిన ఈ కేకులను క్రైస్తవ సోదరులకు అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు సూచించిన శాంతి మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాస్టర్లు సంఘస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 25/అక్షరంన్యూస్:**

పవిత్ర క్రిస్మస్ పర్వదినాన చారిత్రక మెదక్ చర్చ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటుఎల్లారెడ్డి ఎమ్మెల్యే మ దన్ మోహన్ రావుపాల్గొన్నారుముఖ్యమం త్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పుష్పగుచ్చం అందించి స్వాగతంప లికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలు సుఖశాంతులతో జీవించేలా ఏ సుప్రభు ఆశీస్సులు కోరినట్లుతెలిపారు ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర్ రాజ నర్సింహ కొండాసురేఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిసిసిఅధ్యక్షుడుమహేష్ కుమార్ గౌడ్ జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ మెదక్ ఎమ్మెల్యే రోహిత్ మాజీఎమ్మెల్యే మైనంప ల్లి హనుమంత్ రావు తదితరులు పాల్గొ న్నారు

## రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలి ..మంత్రి పొంగులేటి

### సీఎం కప్ కు ఎన్నికైన అనితను అభినందిస్తూ ప్రకటన..

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కె. అనిత అనే విద్యార్థిని సీఎం కప్ పోటీల్లో భాగంగా ఇటీవల ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఫుట్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన విషయం విధితమే. ఈ సందర్భంగా అనితను అభినందిస్తూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. తన నియోజకవర్గానికి చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం గర్వకారణమని తెలిపారు. హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీల్లోనూ అనిత సత్తా చాటి పాలేరు నియోజకవర్గానికి, ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# హైందవధర్మ పరిరక్షణ కోసం కృషి చేద్దాం

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 25/అక్షరంన్యూస్:**

హైందవధర్మ పరిరక్షణ కోసం కలిసిపనిచేద్దామని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు పిలిపునిచ్చారుఈ నెల24 25 వ తేదీలలో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్ట ణంలోని వంగపల్లి ఫంక్షన్ హాల్ లో నిర్వ హించినవర్గ ముగిసింది జిల్లాలోఉన్న విశ్వ హిందూపరిషత్ కార్యకర్తలనుసుక్షితులుగా తయారుచేయుటకుసంస్థపైఅవగాహనపెంచుటకు హైందవ ధర్మాన్ని కాపాడేందుకు ప్ర తి గ్రామంలోసత్సంగాలు హనుమాన్ చాలీ సాలునూతన విశ్వహిందూ పరిషత్ కమిటీ లుసేవాకార్యక్రమాలుచేయాలని వక్తలుసూ చించారు ప్రాంత సూచన మేరకు జిల్లాలో విశ్వహిందు పరిషత్ రెండు రోజుల జిల్లా వర్గ నిర్వహించగా విజయవంతంగా ముగి సిందిఈ వర్గాలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు ఈ యొక్క వర్గాకి ముఖ్య వక్తగా ఇల్లంపల్లే వెంకన్న తె లంగాణ ప్రాంతగోరక్ష ప్రముక్ విభాగ కార్య దర్శి తమ్మలకృష్ణ జిల్లా అధ్యక్షుడు ఆధార పు నిత్యానందం ఉపాధ్యక్షుడు గంగారెడ్డి విశేష సంపర్క ప్రముక్ గోపాలకృష్ణ జిల్లా కార్యదర్శి బొల్లి రాజు ప్రఖండ స్థాయి గ్రామ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు




# తల్లాడ లో అటల్ బిహారి వాజ్పేయి శత జయంతి దినోత్సవ వేడుకలు..

దివంగత నేత అటల్ బిహారి వాజపేయివిగ్ర ఆవిష్కరణ త్వరలో..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**



భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన భారత రత్న భారత మాజీ ప్రధాని భాజపా అగ్రనాయకులు దివంగత నేత అటల్ బిహారి వాజ్పేయి శత జయంతి దినోత్సవ వేడుకలు తల్లాడ లో రింగ్ రోడ్డు సెంటర్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు ముఖ్య అతిథులుగా హాజరైన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి (1924 డిసెంబర్ 25. 2018 ఆగస్టు 16 )మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్లో జన్మించిన అటల్ బిహారి వాజ్పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధానమంత్రి పదవి పొందిన ఉత్తమ నాయకుడు 1968 నుంచి 1973 వరకు జనసంగ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేశారు భారతదేశానికి మూడు దపాలుగా ప్రధానమంత్రి గా పని చేసినటువంటి గొప్ప నాయకుడు 1996లో 13 రోజులకే ప్రధాని మంత్రి పరిమితమైంది 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రిగా 13 మాసాలు పాలించారు. 1999లో 13వ లోక్సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పూర్తికాల ప్రధానిగా ఉన్నారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని దిగ్విజయంగా నడిపిన ఘనుడు అని తెలిపారు. ఈ అలుపెరుగని రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంట్ ఏరియల్ అవార్డు లభించింది కాంగ్రెస్ ఏతర ప్రభుత్వమైన మురార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. ఆయన దేశానికి చేసిన విశేష కృషి గాను భారత ప్రభుత్వం మార్చి 12 2015న అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25న సుపరిపాలన దినోత్సవం గా భారత ప్రభుత్వం ప్రకటించింది వాజ్పేయి ప్రభుత్వం ప్రపంచానికే భారత దేశ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసేందుకు పోక్రాన్ లో అను పరీక్షలు జరిపినటువంటి ఘనుడు వాజ్పేయి గారిని కొనియాడారు.

ఇలాంటి భారతదేశ ఆణిముత్యమైన వాజ్పేయి ని నిరంతరం మనం స్మరిస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారి విగ్రహాన్ని తల్లాడ రింగురోడ్డు సెంటర్లో త్వరలో ఆవిష్కరిస్తున్నామని గతంలో కేంద్ర మంత్రులు బండారు దత్తాత్రేయ ఈ స్థలంలో శంకుస్థాపన జరిగిందని నాటి నుండి నేటి వరకు వాజ్పేయి జయంతి కార్యక్రమాలు ఈ స్థలంలో నిర్వహిస్తున్నామని మరి కొద్ది రోజుల్లో ఈ స్థలంలో భారతరత్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు బండి సంజయ్ కుమార్ కిషన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు, జిల్లా కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ తెజావత్ బాలాజీ నాయక్, నాయకులు మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, మండల ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి కృష్ణ సంగీతం సాయి చందు, కార్యదర్శులు రాయల రమేష్, పెరిక కిరణ్, యువ మోర్చా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి సుధాకర్, చల్లా నరేష్, నాయకులు వేమారెడ్డి యద్దనపూడి శ్రీనివాస్,పులి వెంకటేశ్వర్లు, ఉద్ధగిరి రామారావు, కటికి నరేంద్ర, మల్లిడి వెంకటేశ్వర్లు, మారెళ్ళ మల్లికార్జున్, కటిక నరసింహారావు, వి. వేమారెడ్డి, ఏదలపూడి శ్రీను, చల్లా నరసింహారావు, చల్లా రాము, చల్లా నరేష్, పోతురాజు అభి, ఎల్లంకి సుధాకర్, గాదె నరసింహారావు, చిట్టెం నరసింహారావు, కె. రామారావు, ఎస్ కె సైదా, తదితరులు పాల్గొన్నారు.

# యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకం

## చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 25 అక్షరం న్యూస్**



ప్రేమభావాన్ని సేవాతత్పరతను క్షమాగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేరొన్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు క్రిస్మస్ పండుగ క్రైస్తవులందరికీ శుభం చేకూరాలని ప్రభును ప్రార్థిస్తున్నట్లు తెలిపారు క్రైస్తవులందరూ సుఖసంతోషాలతో వేడుక జరుపుకోవాలని కోరారు క్రీస్తు దీవెనలు ప్రతిఒకరికీ లభించాలని సంతోషంగా జీవించాలని పేర్కొన్నారు పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ కాలువ కట్ట సమీపంలోని న్యూ బిలివర్ చర్చ్ కల్వరి ప్రత్యేక్ష ప్రార్థన మందిరంలో కల్వరెంట్ సి.ఎస్.ఐ చర్చి క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పలు చర్చులల్లో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పలు చర్చుల ఫాదర్స్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ క్రిస్మస్ ఒక ప్రాంత పండుగనే కాదు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న పండుగ క్రిస్మస్ పండుగ అలాగే నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకం అన్నారు వారి పుట్టినరోజున మీ జీవితంలో ఆనందాలు నిండాలని శాంతి సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటున్నారు అలాగే ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుందని అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుందన్నారు క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిచే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే విజయరమణరావు కోరారు ఈకార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య మస్రథ్ భూతగడ్డ సంపత్ తూముల సుభాష్ ఎరుకల కల్పన రమేష్ శ్రీమాన్ బొడ్డుపల్లి శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు క్రైస్తవ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ శాంతి దూత జీసస్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్...






**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**

మానవాళికి జీసస్ ఇచ్చిన సందేశాలు, బోధనలు ప్రస్తుత మానవ జీవనానికి ఎంతో అవసరమని, డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.క్రిస్టమస్ సందర్భంగా పలు చర్చిలలో జరిగిన ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొని మల్లి బాబు యాదవ్ కేక్ కట్ చేసి మత విశ్వాసకులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో సత్యం శాంతి అహింస విధానాలతో ప్రపంచం శాంతివంతంగా ఉంటుందని, పరమత సహనం పాటించాలని, క్రీస్తు చేసిన బోధనలు ప్రపంచశాంతికి ఆదర్శ మార్గమని, మల్లి బాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, పాస్టర్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుండ్ల ఏసోబు, సామేలు మంజుల ప్రీతి, గుండ్ల చిరంజీవి, సునీల్, ఆదూరి శ్రీను మోదుగు ఆనందరావు, గుండ్ల వెంకటరత్నం, మోదుగు సుధాకర్, ఆ దూరి రాంబాయి, దయామణి, మరియు మత విశ్వాసకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## వివాహావేడుకలకుహాజరైనమాజీ మున్సిప ల్ చైర్మన్: కుడుముల సత్యనారాయణ

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 25/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి మండలంలోని సోమీరేగడి తండ గ్రామానికి చెందిన కిషన్ నాయక్ ద్వితీయ కుమారుడు హీర్సింగ్ వి వాహ వేడుకలకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుములసత్యనారాయణహాజరైనూతన వధూవరులనుఆశీర్వదించిశుభాకాంక్షలు తెలిపారు ఆయనతో పాటు మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఎల్లారెడ్డి సొసైటీ డైరె క్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంజీవరెడ్డినారాయ ణ లాల్ సింగ్ అజ్మీరా కిషన్ ఫూల్ సింగ్ గో పి నర్సింగ్ చందర్ రూప్ సింగ్ తదితరులు న్నారు



## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు..





**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం బాలపేట గ్రామంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీస్తు జననం సర్వ మానవాళికి రక్షణ దినం, ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన బాటలో నడవాలని ప్రతి ఒక్కరి యెడల ప్రేమ పూర్వక విధానంలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.అనంతరం అన్నారుగూడెంపరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి చర్చిలలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేసిన సీట్ బాక్సులు, క్రిస్టమస్ విషెస్ కార్డులను అందజేశారు...ఈ కార్యక్రమంలో బాల పేట గ్రామ మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు,ఉప సర్పంచ్ పూర్ణ కంటి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, ఆ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, అన్నారుగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖా ఉపాధ్యక్షులు గొడ్ల ప్రభాకర్,ఆ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు ఇస్నపల్లి పిచ్చయ్య,బాలపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జెల మోహన్ రావు, చిట్టెం నరసింహారావు,ఆ పార్టీ యువజన నాయకులు జి.మోసే,వెస్లీజియాస్ , గురవయ్య, గొడ్ల వెంకటేశ్వర్లు,బొల్లెపోగు కృష్ణ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు...

## పేదింటి ఆడబిడ్డకు పుస్తేమట్టేల వితరణ

**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి -ఎల్లారెడ్డి/డిసెంబర్ 25/ అక్షరం న్యూస్**

:మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన పాపగారి ఇందిరా కీ.శే ఎల్లయ్య దంపతుల కుమార్తె భవాని వివాహం సందర్భంగా కాం గ్రెస్ పార్టీ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ మిను కురి బ్రహ్మానందరెడ్డిపుస్తే మట్టెలను అంద జేసి నూతనవధూవరులను ఆశీర్వదించా రు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోఆడపిల్లపెండ్లికిసహాయంచేయ డం ఎంతో సంతోషంగాఉందని అన్నారు ఈ కార్యక్రమంలోఇందూరి నరేష్ గౌడ్ శే ఖర్ గౌడ్ శివయ్యపల్లి దేవరాజ్ దేవొళ్ళ చ రణ్ గౌడ్ శివ్వగారి నర్సింలు అక్కి బాలరా జు బాలయ్య తదితరులు పాల్గొన్నారు



# సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు సంఘీభావం

## వారి సమస్యలు పరిష్కరించాలి
## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 25 అక్షరం న్యూస్**

బుధవారం జిల్లా కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో వద్ద సమగ్ర శిక్షా అభియాన్ తమ సమస్యల పరిష్కారం పై చేస్తున్న నిరవధిక సమ్మెకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంఘీ భావాన్ని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి , మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొన్నారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..19 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పిసిసి అధ్యక్ష హోదాలో ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా సిబ్బందికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు..
పాఠశాలలో ఉండవలసింది ఉపాధ్యాయులే రోడ్లపైకి వచ్చి తమ గోడును ప్రభుత్వానికి విన్నవించుకోవడం చాలా బాధాకరమని అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నికల్లో అనేక రకాల వాగ్దానాలు చేసింది, కానీ ఇప్పుడు వాటిని అంటి ముట్టనట్టుగా వ్యవహరిస్తోంది..!

సమగ్ర శిక్షా అభియాన్ లో కాంట్రాక్ట్ వ్యవస్థ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటే చాలా సంవత్సరాలుగా మేము చాలీచాలని అటువంటి జీతాలతో పనిచేస్తున్నారు..

రెగ్యులరైజ్ చేసి పే స్కేలు వర్తింప చేస్తే వారికి న్యాయం జరిగింది.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు..!



ప్రభుత్వం రాకపూర్వం గత ప్రభుత్వంతో శాంతియుతంగా సమస్యలను విన్నవిస్తున్న తరుణంలో ఇదే రేవంత్ రెడ్డి వచ్చి మా ప్రభుత్వం వస్తే, టీ తాగే సమయంలోనే మీ సమస్యల పరిష్కారం పై జీవో ఇస్తానని చెప్పినటువంటి మాటలు మరిచిపోయారని గుర్తు చేసారు..!
కానీ ఇప్పుడు సమస్యల పరిష్కారం కోసం వారికి ప్రభుత్వం ఎక్కడ భరోసా కలిగించే లేకపోయింని అన్నారు..?

ఇది ఒక్క సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల విషయంలో కాదు రాష్ట్రంలో ఎన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు..!

ఈ సందర్భంగా సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు సమస్యలపై తమ వంతు కృషి అందిస్తామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మీ మీ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు.!

## నూతనకల్ గ్రామంలోచర్చిలకు కేక్ లు పంపిణీ చేసిన... జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి





**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేసిన క్రిస్టమస్ కేకులు, స్వీట్లను బుధవారం తల్లాడ మండలంలోని పాత మిట్టపల్లి, నూతనకల్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. గ్రామంలో ఉన్న చర్చీ లకు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో కేకులను పాస్టర్లకు అందించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పంపిణీ చేసిన ఈ కేకులను క్రైస్తవ సోదరులకు అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు సూచించిన శాంతి మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంశీ, కళ్యాణపు వెంకటయ్య, కిరణ్, లక్ష్మణరావు, సుందర్రావు, పుష్పలీల, అరుణ, వెంకటలక్ష్మి,గ్రామ పెద్దలు, పాస్టర్లు సంఘస్తులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 25 అక్షరం న్యూస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పలు చర్చులల్లో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు తెలియజేశారు
అనంతరం పలు చర్చుల ఫాదర్స్ ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు..
ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ క్రిస్మస్ ఒక ప్రాంత పండుగనే కాదు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న పండుగ క్రిస్మస్ పండుగ అలాగే నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకం అన్నారు.శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం అన్నారు మరియు కరుణామయుడు జీసస్ పుట్టినరోజున మీ జీవితంలో ఆనందాలు నిండాలని, శాంతి, సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటున్నారు అలాగే ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుంది. అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుందన్నారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిచే విధంగా కృషి చేయాలన్న ఎమ్మెల్యే విజయరమణా రావు గారు..



ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు మరియు పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు క్రైస్తవ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: సిపిఎం



**ఖమ్మం డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**

ఖమ్మం బైపాస్ రోడ్ టేకులపల్లి బ్రిడ్జి వద్ద శ్మశానవాటిక స్థలాన్ని ఒక రౌడీ షీటర్ ఆక్రమించి స్థానికులను బెదిరిస్తున్నారు అని, వెంటనే అతనుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి అని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, ఖానాపూరం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు డిమాండ్ చేశారు. బుధవారం శ్మశానవాటిక స్థలాన్ని సిపిఎం పార్టీ ఖానాపూరం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఇక్కడ శ్మశానవాటిక వుండటం ఫలితంగా ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఈ స్థలం వుంది అని ఇప్పుడు ఎవరో కొద్దిమంది వచ్చి దొంగ కాగితాలు చూపించి ఈ స్థలాన్ని ఆక్రమించాలని చూస్తే ఈ ప్రాంతం ప్రజలు ఊరుకోబోరని హెచ్చరించారు. ఇప్పుటికే ఇక్కడ ప్రజలు పలుసార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు దృష్టి పెట్టలేదని విమర్శించారు. ఇప్పుడు కొద్దిమంది గుండాలు, రౌడీ షీటర్ వచ్చి బెదిరిస్తే తమ పార్టీ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. పోలీసులు చట్టప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించి శ్మశానవాటిక స్థలం చుట్టూ తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఎం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, ఎస్ కె మీరా, హవేలీ కమిటీ నాయకులు పోతురాజు వెంకటి, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, ధనియాకుల నాగేశ్వరావు, పెద్ది నాగయ్య, పి నాగమణి, కుర్రి వెంకటస్వామి, వంగూరి రామ, గాలి అంజయ్య, జట్ల ఆనందరావు, దంతాల నరసింహారావు, తిప్పర్తి నరసింహారావు, డివిజన్ నాయకులు భూక్య శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్, ఎస్కే నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, వజినేపల్లి శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు చింతల రమేష్, నాయకులు వేదగిరి మురహరి ,నల్లమల సత్యనారాయణ, బోడిపూడి వీరభద్రం, శివకృష్ణ, ఎస్కే హిమాం, ఏఎం రెడ్డి , వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### ఏసు నామస్మరణతో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 25/అక్షరంన్యూస్**

:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో బుధవారం క్రిస్మ స్ వేడుకలు అంబరాన్నంటాయి చర్చిలలో సందడివాతావరణంతో పాటుమిరుమిట్లు గొలిపేవిద్యుత్ కాంతుల్లో చర్చిలు వెలిగిపో యాయి ప్రత్యేక ప్రార్థనలు ఆరాధనలతో చ ర్చిలు కిటకిటలాడాయి చిన్నారులు శాంతా క్లాజ్ వేషధారణతో చూపరులను ఆకట్టుకు న్నారు ఏసుజన్మవృత్తాంతాన్ని తెలిపేలాభా రీ సెట్టింగ్లతో చర్చిలు కళకళలాడాయి ప్రార్థ నమందిరాల్లో క్రైస్తవ సోదరులసామూహిక ప్రార్థనలుమర్మోగాయి పట్టణ కేంద్రంలోని సి ఎస్ ఐ చర్చి తోపాటు సెయింట్ అండ్రూస్ చర్చి షోలామ్ చర్చ్ ఏదవర్షిప్ సెంటర్లలో ఫాదర్ ఈ ప్రభాకర్ పాస్టర్ జాన్ భాస్కర్ పాస్టర్స్ శ్రీనివాసచారి బిందుల ఆధ్వర్యం లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు పాస్టర్ల ఆహ్వానం మేరకు ఎల్లారెడ్డి మాజీ మునిసిపల్ చైర్మన్ కుడుములసత్య నారాయణక్రిస్మస్ వేడుకల్లోపాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ ఏసుక్రీస్తుజననానికి గుర్తుగా ప్రపంచవ్యా ప్తంగా వందలకోట్లమంది ప్రజలు జరుపుకు నే మతపరమైన సాంస్కృతిక పండగ అని అన్నారు మానవుడు జీవితంలో మంచిని మాత్రమే స్వీకరించి దైవసన్నిధిలోఉండి ఏ కాగ్రత అంతాకరణ శుద్ధితో దేవుని ప్రార్థిం చాలని అన్నారు అనంతరం పాస్టర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారా యణకు శాలువాతో సత్కరించారు ఈ కా ర్యక్రమంలోమాజీ జెడ్పిటిసి సామెల్ మాజీ సొసైటీ చైర్మన్ సాయిలు తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిసొసైటీడైరెక్టర్ సుఖేం దర్ రెడ్డి సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అభిమాని కోరిక తీర్చిన మంత్రి పొంగులేటి..

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 25( అక్షరంన్యూస్)**

ఖమ్మం : కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే కాదు... అభిమానుల కోరికలనూ తీర్చడంలో పొంగులేటికి సాటి ఎవరూ లేరని మరోమారు నిరూపించుకున్నారు. ఖమ్మం నగరంలోని శ్రీరామ్ నగర్ కు చెందిన ఉల్లి సాయి భార్గవ్ అనే యువకుడు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీరాభిమాని. ఈ నెల 22న మధిర లో జరిగిన తన వివాహానికి, 25న ఖమ్మంలోని కందగట్ల ఫంక్షన్ హాల్లో జరిగే వివాహ రిసెప్షన్ వేడుకకు మంత్రికి ఆహ్వానం అందించాడు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలో జరిగే ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి వేంసూర్ కు రాత్రి 11.30గంటలకు రావాల్సి ఉండగా.... క్యాంప్ కార్యాలయ సిబ్బంది ద్వారా సాయి భార్గవ్ కోరికను తెలుసుకున్న మంత్రి పొంగులేటి వివాహ వేడుకకు హాజరయ్యేందుకు హైదరాబాద్ లో తన షెడ్యూల్ ని రెండు గంటల ముందుగానే ముగించుకుని ఖమ్మంలో జరిగిన సాయి భార్గవ్ రిసెప్షన్ లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. మంత్రి పొంగులేటి తన వివాహానికి హాజరు కావడం పట్ల సాయి తో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## తల్లాడ మండలలో చర్చి పాస్టర్లకు స్వీట్ బాక్స్ లు పంపిణీ చేసిన..తల్లాడ బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**

క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా తల్లాడ మండలంలోని పలు చర్చి పాస్టర్లకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు స్వీట్ బాక్స్ లను బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం కోటిరెడ్డి,మాల్సూర్ తండా, రంగబంజర్ గ్రామాల్లో రంగం బంజర మాజీ సర్పంచ్ లింగా, మాజీ ఎంపిటిసి మోహన్, అంజనపురం గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతినేని చలపతి ఆధ్వర్యంలో పలు చర్చి పాస్టర్లకు స్వీట్ బాక్స్ లను అందించారు

## ఎయిర్టెల్ ఎక్స్ట్రీమ్ ఫైబర్ నెట్వర్క్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం/వైరా డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఎయిర్టెల్ ఎక్స్ట్రీమ్ ఫైబర్ నెట్వర్క్ ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు నెట్వర్క్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రపంచం మొత్తం సాంకేతి పరిజ్ఞానం పైన ఆధారపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ జయపాల్ ఎయిర్టెల్ ఎక్స్ట్రీమ్ ఫైబర్ నెట్వర్క్ మేనేజర్ రాకేష్ కుమార్ టీం లీడర్ ఆంజనేయులు టెక్నికల్ మేనేజర్ అజయ్ కుమార్ మేనేజింగ్ డైరెక్టర్ సుడిగాలి సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు,ధర్నా రాజశేఖర్, చెరుకూరి చలపతి, సురేందర్, ప్రదీప్,పమ్మి అశోక్,బోళ్ల గంగారావు, పొదిలి హరినాథ్, సూరంపల్లి రామారావు, రాంపుడి రోశయ్య, కోసూరు శీను, కొల్లి రమేష్, పనితి శీను, తదితరులు పాల్గొన్నారు.



## నేడు జిల్లా కేంద్రంలో సిపిఐ వసంతోత్సవ ప్రదర్శన

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**ఖమ్మం డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**



భారత కమ్యూనిస్టు పార్టీ వందో ఏట అడుగెడుతున్న సందర్భంగా జిల్లా వ్యాపితంగా గురువారం అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. బుధవారం శేషగిరిభవన్ అయన మాట్లాడుతూ శత వసంతోత్సవాల ప్రారంభిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన కూలి లైన్ సూర్యోదయ పాఠశాల నుంచి ప్రారంభమై ఎంజి రోడ్డు, రైల్వే స్టేషన్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా పోస్టాఫీసు సెంటరుకు కొనసాగుతుందని, శత వసంతాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా వంద మంది రెడ్ షర్ట్ వాలింటర్స్ పార్టీ జెండాలతో కవాతు నిర్వహిస్తారని తెలిపారు. పోస్టాఫీసు సెంటరులో జెండావిష్కరించిన అనంతరం సభ నిర్వహిస్తామని తెలిపారు. ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో నియోజకవర్గ స్థాయి శత వసంతోత్సవాల బహిరంగ సభలు నిర్వహించబోతున్నామని తెలిపారు. కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారని సాబీర్ తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ కు ఘన స్వాగతం

**ఖమ్మం డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ దంపతులకు ఘన స్వాగతం పలికారు.తెలంగాణలో రెండు రోజుల పర్యటనకు గాను ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ తన సతీమణి సుధేష్ ధనఖడ్ తో కలిసి బుధవారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో తన సహచర సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావులతో కలిసి విమానాశ్రయంలో పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి ఉప రాష్ట్రపతి ధనఖడ్ కు ఘన స్వాగతం పలికారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





కొడకండ్ల,డిసెంబర్25(అక్షరం న్యూస్):కొడకండ్ల మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల, డబల్ బెడ్ రూమ్ వద్ద గల సెంట్రల్ లైటింగ్ ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో వెనుకబడిన కొడకండ్ల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో కృషి చేస్తానని,ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్,ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్ పేయ్ జీవితం యువతకు ఆదర్శం

**బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్**




హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 25(అక్షరం న్యూస్):

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ జీవితం నేటి తరానికి ఆదర్శమని భీమదేవరపల్లి మండల బిజెపి అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ అన్నారు. మండలంలోని ముల్కనూరులో వాజ్ పేయ్ 100 వ జయంతి సందర్భంగా బుధవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన గొప్పనేత వాజ్ పేయ్ అని కొనియాడారు. ఆనాడు పార్లమెంట్ లో అవిశ్వాస తీర్మానం సందర్భంగా ఒక ఓటు తక్కువగా ఉన్న సందర్భంలో విలువలను వదులుకోక ప్రధాని పదవిని వదులుకున్న గొప్ప నేత అని అన్నారు. స్వయం సహాయక బృందాలకు ఆయన హయాంలోనే ప్రాధాన్యత లభించిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మహిళలు ఈ పథకం ద్వారానే లబ్ధి పొందుతున్నారని ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద అనేక ప్రాంతాలకు రోడ్లు వేయించారని అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్, శ్రీ రామోజీ శ్రీనివాస్, దొంగల రాణా, శ్రీనివాస్, బొజ్జ పూరి పృథ్వీరాజ్, బైరి సదానందం, అయిత సాయి, దీపక్, అలుగు భాస్కర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు అటల్ బీహార్ వాజ్పేయి పాలన నిదర్శనం...

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి.**



హుస్నాబాద్ /సిద్దిపేట డిసెంబర్ 25(అక్షరం న్యూస్ )

భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ శతజయంతి వేడుకలను బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై వాజ్పేయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూవాజ్ పాయ్ హయాంలో నవభారత నిర్మాణానికిపునాది పడిందని,ప్రధానమంత్రి సడక్ యోజన ( పి ఎం జి ఎస్ వై )నుండి ఫోక్రాన్ అణు పరీక్షల వరకు ఎన్నో సాహసోపేత నిర్ణయాలను వాజ్ పాయ్ చేపట్టారని అన్నారు.ఒక్క ఓటు తో ప్రభుత్వం కూలిపోయే ప్రమాదమున్న ఒక్క ఎంపీ ని కూడా ప్రలోభ పెట్టని నీతిమంతుడని కొనియాడారు .సుపరిపాలనకు వాజ్ పాయ్ పాలన నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు, కిసాన్ మార్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వెల్దండి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శులు తగరం లక్ష్మణ్,రాయికుంట చందు,భూక్య సంపత్ నాయక్, చిట్టి గోపాల్ రెడ్డి, వేముల దేవేందర్ రెడ్డి,భోగ మహేశ్వర్, రాంప్రసాద్, వెళ్ళండి సంతోష్, వేల్పుల నాగార్జున,అనంతస్వామి పోలోజు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నుమర్యాదపూర్వం కలిసిన అడపా అనిల్ చౌదరి



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)

క్రిస్టమస్ పండుగ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలియజేసిన వారిలో తల్లాడ మండల అధ్యక్షులు కాప సుధాకర్ అడపా అనిల్ చౌదరి, జమాల్ తదితరులు పాల్గొన్నారు.





# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి..



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)

పాలేరు : పాలేరు నియోజకవర్గంలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ, ఎదులాపురం, గుదిమళ్ళ, కొండాపురం గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో, తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ఫాస్టర్ లు దయాకర్ రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో వావ్ ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను ప్రారంభించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో రామసహాయం అరవింద్ రెడ్డి తల్లి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రిస్టియన్,మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి కృషి..





**రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు..**

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)

క్రిస్టియన్ మైనార్టీల సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చి కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్, బిషప్ లు మంత్రికి ఆశీర్వచనాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రేమ, కరుణ, సహనం, శాంతి, త్యాగం, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని లోక రక్షకుడు యేసు ప్రభువు అందించిన మహోన్నతమైన సందేశం అందరికీ ఆదర్శనీయమని అన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల..





- క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి కృషి
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల
- క్రిస్మస్ పండగ సందర్భంగా ఖమ్మం సిఎస్ఐ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)

క్రిస్టియన్ మైనార్టీల సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చి కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్, బిషప్ లు మంత్రికి ఆశీర్వచనాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రేమ, కరుణ, సహనం, శాంతి, త్యాగం, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని లోక రక్షకుడు యేసు ప్రభువు అందించిన మహోన్నతమైన సందేశం అందరికీ ఆదర్శమని, ఆ ప్రభువు చల్లని చూపు ప్రజల మీద ఉండాలని, అందరూ



బాగుండాలని, ప్రభువు ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవలు అందించేలా శక్తినివ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి క్రిస్టియన్ మైనారిటీ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, క్రిస్టియన్ మైనారిటీలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా క్యాంప్ ఆఫీస్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్

ఖమ్మం/వైరా డిసెంబర్ 25 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ని మర్యాదగాపూర్వకంగా కలిసి వారికి స్వీట్ తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జమాల్, వైరా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు ఉన్నారు.



# అందమైన అబద్ధాలతో ఎంతకాలమీ పాలన !



హైదరాబాద్,డిసెంబర్25(అక్షరంన్యూస్)
వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోందని బిజెపి శ్రేణులు పదేపదే ప్రచారం చేస్తున్నారు. గత పదేళ్లలో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంలో బిజెపి నేతలు విఫలంఅవుతూనే ఉన్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వారికి పట్టింపు లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్నారు. నిజానికి వికసిత భారత్ లక్ష్యం అయివుంటే ద్రవ్యోల్బణం ఎందుకు దాడి చేస్తోంది. ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. నిరుద్యోగం ఎందుకు తాండవిస్తోంది. వీటన్నిటికి పరిష్కారం చూపడంలో మోడీ విఫలం అయ్యారనే చెప్పాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపలేక పోతున్నాం. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపోదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పాలన జరిగిందన్న విషయంలో అబద్ధాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న మోడీ.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతక గలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్న మాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నా మంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నా మని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజల ను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటికల

ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 60 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి.

# గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలి

**వీఆర్‌వో, వీఎవోలతో మళ్లీ గాడిన పడేసే యత్నం**

హైదరాబాద్,డిసెంబర్25( అక్షరంన్యూస్)
పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దుతో తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. రికార్డులకు భద్రత లేకుండా పోయింది. భూముల లెక్కాపత్రం లేదు. జమాబందీ వల్ల భూములు, ప్రభుత్వ ఆస్తులకు లెక్క గట్టేవారు. సరిహద్దులు పక్కాగా ఉండేవి. కానీ అవన్నీ దెబ్బతిన్నా, వాటిని రక్షించే ప్రయత్నం చేయడం లేదు. కెసిఆర్ హయాంలో విఆర్‌వో వ్యవస్థ రద్దుతో ఉన్నది కూడా మాయం చేశారు. దీంతో తెలంగాణలో భూదోపిడీ కేసులు పెరిగాయి. ప్రభుత్వ, దేవాదాయ, అసైన్డ్ భూములు మాయమయ్యాయి. దీనికి సమాధానం చెప్పకుండా ధరణి పేరుతో మరింతగా దోపిడీ చేశారు. ఈ క్రమంలో మళ్లీ గ్రామీణ రెవెన్యూ వ్యవస్థకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ధరణిని రద్దు చేస్తూ భూ భారతి చట్టం తీసుకొచ్చారు. ఈ చట్టంలో భాగంగా వీఆర్వో, వీఆర్‌ఏ వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో సంస్కరణల పేరిట వీఆర్‌ఏ, వీఆర్వో లాంటి కీలక వ్యవస్థను రద్దు చేసింది. వాటి స్థానంలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూములకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసి రిజిస్ట్రేషన్లు కొనసాగించారు. ఆ సమయంలో వీఆర్వోలు, వీఆర్‌ఏ లను ఇతర



శాఖలకే కేటాయించారు. ఆ సమాచారాన్ని సేకరించి అర్హత ఉన్న ఉద్యోగులను తిరిగి వీఆర్‌ఏ, వీఆర్వోలుగా విధుల్లోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డిసెంబర్ 28 నెలలోగా అందుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి పెట్టాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో మొత్తం 10,911 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని నిర్ణయం

తీసుకుంది. గతంలో ఉన్న వీఆర్‌ఏ, వీఆర్వోలను ఇతర శాఖల్లోకి బదిలీ చేశారు. వారిని తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చేందుకు కసరత్తు మొదలైంది. వారికి తిరిగి వీఆర్‌ఏ, వీఆర్వోలుగా పోస్టింగ్ ఇచ్చే అవకాశం ఉంది. లేకపోతే రెవెన్యూ శాఖలో కాంగ్రెస్ ప్రభుత్వం వేరే ఏదైనా కొత్త పేరుతో వారికి తిరిగి రెవెన్యూ అధికారులుగా పోస్టింగ్ ఇవ్వనున్నారు. ఈ మేరకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. డిగ్రీ అర్హత ఉన్న మాజీ వీఆర్‌ఏ, వీఆర్వోలను రెవెన్యూ శాఖలో గతంలో నిర్వహించిన విధులు అప్పగించనున్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వీఆర్వో వ్యవస్థను పునరుద్ధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వీఆర్వో అధికారిని నియమించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దాంతో పాత ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ నెల 28 వరకు వీఆర్వోలు, వీఆర్‌ఏల పునరుద్ధరణకు గడువు విధిస్తూ తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్వో, వీఆర్‌ఏలను తిరిగి అదే పోస్టుల్లోకి తీసుకోవడంతో పాటు రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. జూనియర్ రెవెన్యూ అధికారి పేరుతో ప్రతి గ్రామంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తద్వారా భూమి సమస్యల పరిష్కారం అవుతాయని అధికారులు చెబుతున్నారు. ధరణి కారణంగా వేలాది మంది భూములు కోల్పోయారని, అందులో జరిగిన తప్పిదాలను గుర్తించి సమస్య పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారు.

# వ్యూస్ కోసం పిచ్చి పనులు

**విద్యుత్ స్తంభంపై యువతి రీల్స్... నెట్టింట వైరల్**

న్యూఢిల్లీ, డిసెంబర్ 25అక్షరంన్యూస్)
ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో వ్యూస్ కోసం యువతీయువకులు ఎలాంటి సాహసాలు చేయడానికైనా వెనుకాడడం లేదు. కొందరు యువతులైతే.. యువకుతలతో పోటీ పడి మరీ డేంజరస్ స్టంట్స్ చేయడం చూస్తున్నాం. ఇలాంటి షాకింగ్ ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో నిత్యం వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా, ఇలాంటి వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఓ యువతి విద్యుత్ స్తంభంపై చేసిన నిర్వాకం చూసి అంతా అవాక్కవుతున్నారు. ఈ వీడియో చూసిన వారంతా.. "వామ్మో.. పిచ్చి పీక్స్‌కు వెళ్లిందే".. అంటూ కామెంట్లు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఎలాగైనా సోషల్ మీడియాలో ఫేమస్ అవ్వాలనే ఉద్దేశంతో ఓ యువతి చివరకు షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విద్యుత్ స్తంభాలను ఎక్కేందుకు సిద్ధమైంది. అనుకున్నదే తడవుగా స్తంభాలను చకచకా ఎక్కేసింది. అంతటితో ఆగకుండా వాటిపై నిలబడి విద్యుత్ వైర్లను పట్టుకుని అటూ, ఇటూ కదులుతూ డాన్స్ కూడా చేసింది. ఇలా చాలా సేపు ఆ యువతి అక్కడే నిలబడి డాన్స్ చేస్తూ కెమెరాకు ఫోజులు ఇచ్చింది. వ్యూస్ కోసం ఈమె చేసిన ప్రమాదకర విన్యాసం చూసి అంతా అవాక్కవుతున్నారు. అయితే ఆ స్తంభానికి విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఎలాంటి ప్రమాదమూ జరగలేదు. కానీ ఇలాంటి వీడియోలు చూసి మిగతా వారు కూడా ఇలా ప్రయత్నిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. "పిచ్చి పీక్స్‌కు వెళ్లడమంటే ఇదే".. అంటూ కొందరు, "ఇలాంటి వారికి శిక్షలు వేస్తే.. మరొకరు ఇలాంటి ప్రమాదకర విన్యాసాలు చేయరు".. అంటూ మరికొందరు, వివిధ రకాల ఎమోజీలతో ఇంకొందరు కామెంట్లు చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం 30 వేలకు పైగా లైక్‌లు, 2.8 మిలియన్‌కు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

# పంచాయితీ ఎన్నికల హడావిడి

**రిజర్వేషన్లపై అభ్యర్థుల్లో గుబులు**




నిజామాబాద్,డిసెంబర్25అక్షరంన్యూస్)
: గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది. మరోవైపు పంచాయతీ రిజర్వేషన్లు స్థానిక పార్టీ నేతలను టెన్షన్ పెడుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరితో సర్పంచ్ పదవీ కాలం ముగియగా అప్పటి నుంచి పల్లెల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో యంత్రాంగంతో పనులు చేయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా పంచాయతీ ఎన్నికలకు రెడీ అయింది. బీసీ రిజర్వేషన్ పెంచడానికి కులగణన చేపట్టి బీసీ కమిషన్, డెడికేటెడ్ కమిషన్ను అపాయింట్ చేసింది. ప్రతి పనీ పార్టీలకు తెలిసేలా పారదర్శకంగా చేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చే టైంకు అన్నీ సిద్ధం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇసి అందుతున్న ఆదేశాలను ఎప్పటికప్పుడు గ్రౌండ్‌లో అమలు చేస్తూ రిపోర్టు పంపుతున్నారు. రిజర్వేషన్‌లు ఎలా ఉంటాయోనని రాజకీయ పార్టీల్లో చర్చ జరుగుతోంది. పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలు పేపర్ బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తారు. బ్యాలెట్ పూపర్ పై సింబల్స్ మాత్రమే ఉంటాయి. వాటిపై పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఉండవు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులే తమకు కేటాయించిన గుర్తులు ప్రచారం చేసుకుంటారు. నిబంధనలను అనుసరించి ఇప్పుడు మొత్తం 30 గుర్తులతో బ్యాలెట్‌లు రూపొంద నున్నాయి. గత ఎలక్షన్‌లో బ్యాలెట్‌పేపర్ల కోసం ఉపయోగించిన బాక్స్‌ల రిపేర్లకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జడ్పీ ఆఫీస్?లో భద్రపర్చిన పోలింగ్?బాక్స్ ల్లో అదనంగా ఉన్నవాటిని వారం కింద పొరుగు జిల్లాలకు తరలించారు. పెంచిన15 గ్రామ పంచాయతీలు కలిపి జిల్లాలో మొత్తం 545 పంచాయతీలు, 5,022 వార్డుల్లో ఎన్నికలు జరుగుతాయి. ఓటర్లుగా 8,30,580 తేలారు. వారిలో పురుషులు

3,87,017, మహిళలు 4,43,548, ఉన్నారు. ప్రతి 600 మందికి ఒక పోలింగ్ సెంటర్ చొప్పున మొత్తం 5,053 సెంటర్లను ప్రకటించారు. ఆ లిస్టును ఎంపీడీవో, గ్రామ పంచాయతీ ఆఫీసుల్లో అంటించారు. ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సౌకర్యాలు కల్పిస్తారు.

# శబరిమలకు పోతెత్తుతున్న భక్తులు

**మకరజ్యోతి నాటికి పెరగనున్న సంఖ్య**



తిరువనంతపురం,డిసెంబర్25(అక్షరంన్యూస్)
శబరిమలలో అయ్యప్ప భక్తులు హరిహర సుతుడు అయ్యప్ప దర్శనం కోసం పోటెత్తుతున్నారు. రోజులో వేలాది మంది స్వాములు అయ్యప్పను దర్శనం కోసం బారులు తీరుతున్నారు. మకరజ్యోతికి ముందే దర్శనాలకు భక్తులు పోటెత్తారు. దీంతో పంబాతీరం భక్తజనసంద్రంగా మారింది. శబరిమలకు రికార్డు స్థాయిలో అయ్యప్ప భక్తులు పోటెత్తుతున్నారు. శరణుఘోషతో శబరిమల ప్రతిధ్వనిస్తోంది. కిలో మీటర్ల మేర క్యూ లైన్లు కిక్కిరిసిపోతున్నాయి. అయ్యప్ప దర్శనం కోసం 12 గంటలకు పైగా సమయం పడుతోంది. సన్నిధానాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య రోజుకు లక్ష వరకు ఉంటోందని అంచనా. అయ్యప్ప నెల దర్శనం, నక్షత్ర దర్శనాల కోసం భక్తులు ముందుస్తుగా రిజర్వేషన్ చేసుకుని తరలివచ్చారు. ఇక ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం30,78,050 మంది భక్తులు శబరిమలను సందర్శించారు. గతేడాది కంటే ఈసారి 4, 45,000 మంది భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. రద్దీ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఇకనుంచి రోజురోజుకూరద్దీ మరింత పెరిగే అవకాశం వుంది. ఇప్పటికే కిలోమీటర్ల మేర క్యూ లైన్‌లు కిటకిటలాడుతున్నాయి. రెండు మూడు రోజుల క్రితం వరకు భక్తుల సంఖ్య 80 వేల వరకు ఉండేది. క్రమంగా భక్తుల సంఖ్య లక్షవరకు చేరుకుంటోంది. కానీ ఏర్పాట్లు ఆ స్థాయిలో లేకపోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రద్దీ వేల సంఖ్యలో ఉంటే క్రమబద్ధీకరించడానికి పోలీసుల సంఖ్య వందల్లో కూడా లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కేరళ ప్రభుత్వం ఆదేశించినా.. పోలీసులకు - దేవస్థానంకు మధ్య సమన్వయం కొరవడిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడే ఇలా వుంటే మకర జ్యోతి నాటికి పరిస్థితి ఏంటన్నది చర్చగా మారింది. మొత్తంగా అయ్యప్పల రాక రోజురోజుకూ పెరుగుతోంది.

# చిత్రోదయం

## క్రిస్మస్ తాతా వేషంలో నితిన్



టాలీవుడ్ యాక్టర్ నితిన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం రాబిన్‌హుడ్. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా నేడే ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. పలు కారణాల విడుదల వాయిదా పడ్డది. అయితే మూవీ లవర్స్‌లో జోష్ నింపేందుకు రాబిన్ హుడ్ లుక్ ఒకటి షేర్ చేశారు మేకర్స్. క్రిస్మస్ తాతగా మారిపోయి గిఫ్టులు పంచుతున్నాడు నితిన్. శాంటా లుక్‌లో ఉన్న నితిన్ ఓ చిన్నారికి క్రిస్మస్ కానుకను అందిస్తున్నాడు. ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అనివార్య కారణాల వల్ల రాబిన్ హుడ్ డిసెంబర్ 25న విడుదల కావడం లేదు. కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్టు వార్తలు వస్తుండగా మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీలో నటకిరిటీ రాజేంద్రప్రసాద్ ఏజెంట్ జాన్ స్నో పాత్రలో కనిపించబోతున్నారు. రాబిన్ హుడ్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తుండగా, జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే షేర్ చేసిన గ్లింప్స్ వీడియోలో డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచెల్లెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ నితిన్ చెబుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.

## ఇలా చేస్తే ఎలా కీర్తి

**కీర్తి ఆఫర్‌కు అభిమానికి ఫిదా..**



కీర్తి సురేష్-వరుణ్ ధావన్ జంటగా నటించిన 'బేబీ జాన్' చిత్రం బుధవారం (డిసెంబర్ 25) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సౌత్‌లో స్టార్ హీరోయిన్ హెూదా తెచ్చుకున్న కీర్తి సురేష్ చేసిన తొలి బాలీవుడ్ చిత్రం ఇదే కావడం విశేషం. దీంతో కీర్తి సురేష్ ఫ్యాన్స్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఈ సినిమా కోసం ఎదురుచూశారు. అందులోనూ ఇప్పటికీ ఈ సినిమాలోని 'నైన్ మాటక్క' సాంగ్ బాగా వైరల్ అయింది. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఈ పాటే కనిపిస్తుంది. ఈ చిత్రం ప్రమోషన్స్ కోసం వరుణ్ ధావన్‌తో కలిసి కీర్తి సురేష్ ముంబై మొత్తం చుట్టేసింది. పలు టీవీ షోలకి కూడా వెళ్లింది. ఇటీవల ఫేమస్ కపిల్ శర్మ షోలో కూడా కీర్తి సురేష్ సందడి చేసింది. ఆ షోకి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కీర్తి సురేష్‌తో మాట్లాడేందుకు ఓ ఫ్యాన్ స్టేజ్ మీదకి వచ్చాడు. అతని హెయిర్ చూసి ఏది ఇలా చెయ్ అంటూ రజినీ కాంత్ స్టయిల్లో జుట్టు ఎగరేసింది కీర్తి. సేమ్ అలానే ఆ ఫ్యాన్ కూడా చేశాడు. దీంతో ఎంత స్టయిల్‌గా ఉంది అంటూ కీర్తి అనగానే ఆ అభిమాని తెగ సిగ్గుపడిపోయాడు. చూడు చూడు ఎంత సిగ్గుపడుతున్నాడో అంటూ మరో హీరోయిన్ వామికా గబ్బి అంది. దీనికి మరి ఫ్యాన్ కదా ఆ మాత్రం ఉంటుంది అంటూ ఆ అభిమాని అన్నాడు. ఇంతలో సరే అంత దూరంగా నిల్చున్నావ్ దగ్గరికి రా అంటూ కీర్తి పిలిచింది. ఇదంతా చూసి వెంటనే కపిల్ లేచి.. ఆ ఫ్యాన్ హార్ట్‌పైన చేయిపెట్టి ఎంత ఫాస్ట్‌గా కొట్టుకుంటుందో అన్నాడు. దీంతో కీర్తి సురేష్ స్వయంగా వచ్చి తన అభిమాని గుండెపై చేయి పెట్టి దిల్ దడఖ్‌నా అంటూ క్యూట్‌గా అంది. ఇది చాలా.. ఇంకేమన్నా చెప్పాలా అని కీర్తి సురేష్ అనగానే వద్దువద్దు ఈ మూమెంట్‌లోనే అతనికి నాలుగేళ్లు గడిచిపోతాయ్ అంటూ కపిల్ సరదాగా అన్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరోవైపు బేబీ జాన్ సినిమాకి పాజిటివ్ రివ్యూలు వస్తున్నాయి. వరుణ్ ధావన్ యాక్షన్, కీర్తి సురేష్ యాక్టింగ్, వామికా గబ్బి అందం అదిరిపోయాయ్ అంటూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. ముఖ్యంగా సల్మాన్ ఖాన్ కేమియో కూడా చాలా బావుందంటూ టాక్ వస్తుంది. మొత్తానికి కీర్తి సురేష్ తన తొలి బాలీవుడ్ సినిమాతోనే మంచి హిట్టు అందుకుందన్నమాట.

# సంధ్య థియేటర్‌పై తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు




సంధ్య థియేటర్ ఘటనపై తప్పుడు పోస్టులు పెట్టొద్దని పోలీసులు హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు పోస్టులు పెడితే.. కఠిన చర్యలు తప్పవన్నారు. తొక్కిసలాట ఘటనపై సోషల్ మీడియాలో ఎవరైనా తప్పుడు సమాచారం.. ప్రజలను అపోహలకు గురి చేసేలా వీడియోలు పోస్టు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అల్లు అర్జున్ రాకముందే తొక్కిసలాట జరిగిందని.. కొందరు తప్పుడు వీడియోలు పోస్టు చేసిన అంశం తమ దృష్టికి వచ్చిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై విచారణ క్రమంలో తెలిసిన నిజాలను వీడియో రూపంలో పోలీసు శాఖ ఇప్పటికే ప్రజల ముందు ఉంచిందని.. అయినా కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేలా.. అర్జున్ రాకముందే తొక్కిసలాట జరిగినట్లుగా క్రియేట్ చేసిన కొన్ని వీడియోలను సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా పోస్టులు చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఇలాంటి ఉద్దేశపూర్వక తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖను బద్నాం చేసేలా తప్పుడు ప్రచారం చేస్తే సీరియస్‌గా పరిగణిస్తామని.. ఓ అమాయకురాలు మరణం, ఓ పిల్లవాడి ప్రాణానికి ప్రమాదం సంభవించిన ఈ కేసులో పోలీసు శాఖ ఎంతో నిబద్ధతతో విచారణ జరుగుతుందని చెప్పారు. దాన్ని ప్రశ్నించేలా అసత్య ప్రచారాలు, అభూత కల్పనలతో సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఏ పౌరుడి దగ్గరైనా ఆధారాలు, అదనపు సమాచారం ఉంటే పోలీసు శాఖకు అందించవచ్చని.. కానీ, సొంత వ్యాఖ్యానాలు చేయవద్దని పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని హైదరాబాద్ సిటీ పోలీసులు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు.

# మా అధ్యక్షుడు కీలక నిర్ణయం

**సభ్యులకు కీలక సూచనలు చేసిన మంచు విష్ణు**



హైదరాబాద్ సంధ్య థియేటర్ తొక్కిసలాట, అల్లు అర్జున్ అంశాలు ఇప్పుడు సినీ పరిశ్రమను కుదిపేస్తున్నాయి. ఈ ఘటనల తర్వాత సినిమా వాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన వార్నింగ్ నేపథ్యంలో తెలంగాణలో సినీ పరిశ్రమ సంక్షోభంలో పడే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సమయంలో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సభ్యులకు అధ్యక్షుడు మంచు విష్ణు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎదిగిందని మా అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. మన కళాకారులు ఎల్లప్పుడూ అన్ని ప్రభుత్వాల ప్రజాప్రతినిధులతో అనుబంధం, సాన్నిహిత్య సంబంధాలు కలిగి ఉంటారని తెలిపారు. గతంలో వివిధ ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎంతో ఎగిందని చెప్పారు. హైదరాబాద్‌లో తెలుగు సినీ పరిశ్రమ స్థిరపడటానికి అప్పటి సీఎం చెన్నారెడ్డి అందించిన ప్రోత్సాహం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ఈ విధంగా, ప్రతి ప్రభుత్వంతో మన పరిశ్రమకు ఎల్లప్పుడూ సత్సంబంధాలు కొనసాగుతూ వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, సభ్యులందరూ సున్నితమైన విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలను బహిరంగంగా ప్రకటించవద్దని మా సభ్యులను మంచు విష్ణు విజ్ఞప్తి చేశారు. వివాదాస్పద అంశాల్లో పక్షాలు తీసుకోవద్దని సూచించారు. కొన్ని సమస్యలు వ్యక్తిగతమైనవని, మరికొన్ని విషాదకరమైనవని చెప్పారు. వాటిపై చట్టం తన దారిలో తను న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. అలాంటి అంశాలపై మాట్లాడటం వల్ల అది సమస్యలను పరిష్కరించడానికి బదులుగా, సంబంధిత వ్యక్తులకు మరింత నష్టం కలిగించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమయంలో మనకు సహనం, సానుభూతి, ఐకమత్యం అవసరమని అన్నారు. తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఓ పెద్ద కుటుంబమనే సంగతి గుర్తుంచుకుందామన్నారు. ఏ సమస్యలు వచ్చినా, మనమంతా కలిసి ఎదుర్కొందామని చెప్పారు.

## క్రిస్మస్ రోజున నా కుమారుడు చనిపోయాడు : త్రిష



'క్రిస్మస్ రోజున నా కుమారుడు చనిపోయాడు' అంటూ ప్రముఖ నటి త్రిష పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అవుతున్నారు. అసలు విషయం ఏంటంటే.. త్రిష పెంపుడు శునకం జోరో బుధవారం తెల్లవారుజామున మరణించింది. గత 12 (2012 నుంచి) ఏళ్లుగా ఆ శునకం త్రిష వద్దే ఉంటోంది. దానికి జోరో అని ముద్దుగా పేరు పెట్టింది. దాన్ని కన్నబిడ్డలా చూసుకుంటోంది. దురదృష్టవశాత్తూ ఆ శునకం ఇవాళ తెల్లవారుజామున ప్రాణాలు కోల్పోయింది. ఈ విచారకరమైన వార్తను త్రిష ఎక్స్ వేదికగా అభిమానులతో పంచుకుంటూ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'క్రిస్మస్ రోజు వేకువజామున నా కుమారుడు జోరో మరణించాడు. నా గురించి తెలిసిన వారికి తెలుసు జోరో లేకపోతే నా లైఫ్ శూన్యంతో సమానం అని. నేను, నా ఫ్యామిలీ ఇప్పుడు చాలా బాధలో ఉన్నాము. ఈ షాక్ నుంచి కోలుకోవడానికి నాకు కొంత సమయం పడుతుంది. సినిమాల నుంచి కాస్త విరామం తీసుకుంటున్నా. కొన్ని రోజుల వరకూ అందుబాటులో ఉండను' అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. ఈ మేరకు జోరో ఫొటోలను కూడా పంచుకుంది. ప్రస్తుతం త్రిష పోస్ట్ వైరల్ అవుతోంది.

## నేడు సీఎంను కలుస్తాం : నిర్మాత దిల్‌రాజ్



ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద డిసెంబర్ 4న రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయాలై కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను బుధవారం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, నిర్మాత అల్లు అరవింద్‌తో కలిసి పరామర్శించారు. కుటుంబసభ్యులు, డాక్టర్లతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ.. ఇండస్ట్రీ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కోరాం. ఇవాళ ఉదయమే అపాయింట్‌మెంట్‌పై స్పష్టత వచ్చింది. నటులు, నిర్మాతలు, డైరెక్టర్లతో రేపు ఉదయం 10 గంటలకు సీఎంను కలుస్తామన్నారు. ఎఫ్‌డీసీ తరపున ఈ సమావేశం నిర్వహిస్తున్నాం. ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండాలని సీఎం అడిగారు. ఈ నేపథ్యంలో పోలీస్ టవర్స్‌లో సీఎంతో సమావేశమవుతామని దిల్ రాజు తెలిపారు.



## మను భాకర్ చుట్టూ వివాదం..

- ఖేల్ రత్న అవార్డు నామినేషన్ల నుంచి మినహాయింపు ప్రచారం
- మనుకు తగిన గౌరవం ఇవ్వడం లేదంటూ ఆరోపణలు
- తుది జాబితాను ఖరారు చేయలేదన్న క్రీడా మంత్రిత్వ శాఖ

2024 పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలతో అదరగొట్టిన భారత షూటింగ్ స్టార్ మను భాకర్ చుట్టూ ఓ వివాదం నెలకొంది. ప్రతిష్ఠాత్మక ఖేల్ రత్న అవార్డు నామినేషన్ల నుంచి ఆమెను మినహాయించారని కొన్ని నివేదికలు రావడంతో అసలు చర్చ మొదలైంది. చాలా మంది ఒలింపిక్ పతక విజేతకు తగిన గౌరవం ఇవ్వడం లేదంటూ ఆరోపణలు చేశారు. అయితే జాతీయ క్రీడా అవార్డుల తుది జాబితాను ఇంకా ఖరారు చేయలేదని యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఓ వార్తా సంస్థ నివేదిక ప్రకారం, క్రీడా అవార్డుల నామినేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని, క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు ఏ ఆటగాడిని మినహాయించలేదని తెలుస్తోంది. అంతకుముందు మను భాకర్ తండ్రి, రామ్ కిషన్ భాకర్, ఈ వ్యవహారంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వీడియోలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. “ఖేల్ రత్న అవార్డు కోసం కమిటీ మను భాకర్‌ను పరిగణించకపోవడం చాలా షాకింగ్‌గా ఉంది. చాలా మంది మాజీ ఆటగాళ్ళు దీని గురించి మాట్లాడటానికి ప్రయత్నించారు. అయితే అధికారులు అవార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారిని మాత్రమే అర్హులుగా పరిగణిస్తామని చెప్పారు” అంటూ రామ్? కిషన్ అన్నారు. మను అవార్డును పట్టించుకోలేదని మీడియాలో కథనాలు రావడంతో చర్చ మొదలైంది. తర్వాత క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు మను భాకర్ అసలు నామినేషన్ దాఖలు చేయలేదని, అవార్డులకు పరిగణనలోకి తీసుకోవాలంటే తప్పకుండా దరఖాస్తు చేయాలని వివరించారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ సంచలన ప్రదర్శన చేసింది. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారతీయ మహిళా షూటర్‌గా, ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. ఆమె ఉమెన్స్ ఇండివిడ్యువల్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్యం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి మరో కాంస్యం సాధించింది.

## పంత్ పరిస్థితుల్ని గౌరవించడం నేర్చుకోవాలి

**దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సూచన**



టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ పరిస్థితుల్ని గౌరవించడం నేర్చుకోవాలని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సూచించాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమిండియా.. మూడు టెస్ట్‌లు ముగిసే సరికి 1-1తో సమంగా నిలిచింది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్ట్ మెల్‌బోర్న్ వేదికగా గురువారం నుంచి ప్రారంభం కానుంది. తొలి మూడు మ్యాచ్‌ల్లో రిషభ్ పంత్ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. ఈ క్రమంలోనే అతనికి గవాస్కర్ పలు సూచనలు చేశాడు. ‘రిషభ్ పంత్ పరిస్థితులను గౌరవించడం నేర్చుకోవాలి. అతని ఆట దూకుడుగానే ఉంటుంది. ఈ విషయం నేను కాదనను. కానీ క్రీజులోకి వచ్చిన తొలి అరగంట పాటు పరిస్థితుల్ని, మంచి బంతుల్ని గౌరవించాలి. పంత్ బ్యాటింగ్‌కు వచ్చే సరికి భారత్ 500 పరుగులు దాటేసి ఉంటే ఆరంభంలోనే దూకుడుగా ఆడటం తప్పు కాదు. కానీ క్రీజులోకి అడుగుపెట్టినప్పటి నుంచే ప్రతీ బంతిని బాదాలనే రీతిలో బ్యాటింగ్ చేయకూడదు. ప్యాట్ కమిన్స్, జోష్ హాజెల్ వుడ్ అతన్ని ఇబ్బంది పెట్టారు. స్కాట్ బోలాండ్ సైతం పంత్‌ను కుదురుకోనివ్వలేదు. అరౌండ్ బాల్స్‌తో ఇబ్బంది పెట్టాడు.’అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు. మొత్తం ఐదు ఇన్నింగ్స్‌ల్లో రిషభ్ పంత్ 19.20 సగటుతో 96 పరుగులే చేశాడు. మరోవైపు ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ మాథ్యూ హెడెన్ మాత్రం రిషభ్ పంత్ తన ఫియర్‌లెస్ గేమ్‌ను కొనసాగించాలని సూచించాడు. అటాకింగ్ గేమ్ అతనితో పాటు టీమిండియాకు కూడా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డాడు. ‘రిషభ్ పంత్‌కు నేను పెద్ద అభిమానిని. అతనో విభిన్నమైన ఆటగాడు. అతని సామర్థ్యంపై ఎలాంటి సందేహం లేదు. అతను దూకుడుగా ఫియర్ లెస్ బ్యాటింగ్ చేయాలనే నేను కోరుకుంటాను. ఎందుకంటే అతను జట్టు మెరుగైన స్థితిలో ఉన్నప్పుడే బ్యాటింగ్‌కు వస్తాడు. కాబట్టి అటాకింగ్ గేమ్ అతనితో పాటు జట్టుకు కలిసొస్తుంది. రోహిత్ శర్మలాగా బౌలర్లపై విరుచుకుపడాలి. రిషభ్ పంత్ నుంచి అలాంటి ఇన్నింగ్స్‌లను ఈ సారి ఇంకా చూడలేదు. ఆసీస్ కండిషన్స్‌కు అతను భయపడాల్సిన అవసరం లేదు. అతను ఫియర్‌లెస్ గేమ్ ఆడితేనే భారత జట్టుకు మేలు జరుగుతుంది.’అని మాథ్యూ హెడెన్ అభిప్రాయపడ్డాడు.

# కీలక పోరుకు సిద్ధమైన టీమిండియా

- ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనున్న భరత్
- గెలవడమే లక్ష్యంగా టీమిండియా వ్యూహాలు
- నేటినుండి మెల్‌బోర్న్ వేదికగా నాలుగో టెస్ట్



ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. గురువారం నుంచి మెల్‌బోర్న్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా నిలిచిన విషయం తెలిసిందే. గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టెయిలెండర్ల అసాధారణ ప్రదర్శనతో ఓటమిని తప్పించుకున్న టీమిండియా.. రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఉంది. ఇదే జోరులో బాక్సింగ్ డే టెస్ట్‌లో ఆసీస్‌ను ఓడించాలని భావిస్తోంది. ఈ మ్యాచ్ గెలవడమే లక్ష్యంగా వ్యూహాలు రచించిన టీమిండియా.. తుది జట్టు విషయంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగాలని భావించిన టీమిండియా.. పేస్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిపై వేటు వేయనున్నట్లు ఆసీస్ పర్యటనలో ఉన్న మీడియా ప్రతినిధులు వెల్లడించారు. బౌలింగ్‌లో అంతగా ప్రభావం చూపలేకపోతున్న నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఎక్స్‌ట్రా స్పిన్నర్‌గా తీసుకోవాలని టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. నితీష్ కుమార్ రెడ్డి బ్యాట్‌తో పర్వాలేదనిపించినా.. బౌలింగ్‌లో తేలిపోయాడు. దాంతో బౌలింగ్ విభాగం బలహీనంగా మారిపోయింది. మరో స్పిన్నర్‌గా రవీంద్ర జడేజా కొనసాగనున్నాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత కారణాలతో రోహిత్ తొలి టెస్ట్‌కు దూరం కాగా.. అతని గైర్హాజరీలతో కేఎల్ రాహుల్ రాణించాడు. దాంతో రెండో టెస్ట్‌కు రోహిత్ అందుబాటులోకి వచ్చినా.. రాహుల్‌నే ఓపెనర్‌గా కొనసాగించారు. అతని కోసం రోహిత్ శర్మ మిడిలార్డర్‌లో ఆడాడు. కానీ గత రెండు టెస్ట్‌ల్లో అతను దారుణంగా విఫలమయ్యాడు. మూడు ఇన్నింగ్స్‌ల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మను మళ్లీ ఓపెనర్‌గా బరిలోకి దించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రోహిత్ ఓపెనర్‌గా బరిలోకి దిగితే కేఎల్ రాహుల్ ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. శుభ్‌మన్ గిల్ ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసే ఛాన్స్ ఉంది. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ కొనసాగే ఛాన్స్ ఉంది. సిరాజ్‌ను పక్కనపెట్టాలని భావిస్తే హర్షిత్ రాణా తుది జట్టులోకి వస్తాడు. మరోవైపు తొలి టెస్టులో బుమ్రా అత్యుత్తమ ప్రదర్శన వల్లే భారత్ నెగ్గింది. ఆ మ్యాచ్?లో బుమ్రాకు మిగతా బౌలర్ల నుంచి కాస్త సహకారం లభించింది. కానీ, రెండో టెస్టులో హెడ్‌ను భారత్ ఆపలేకపోయింది. ఓ ఎండ్‌లో బుమ్రా ఒత్తిడి పెంచినప్పటికీ, మిగతా బౌలర్లు రాణించలేకపోయారు. ఇక మన బ్యాటర్లూ విఫలమవడం వల్ల ఆ మ్యాచ్‌లో భారత్‌కు ఓటమి తప్పలేదు. ఇక గబ్బా టెస్టులో బుమ్రాది ఒంటరి పోరాటమే. బ్యాటర్లూ తేలిపోయారు. మిగతా బౌలర్లూ చేతులెత్తేశారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో అతడు ఓ వైపు వికెట్లు పడగొడుతూన్నా, మరోవైపు నుంచి ఏ బౌలర్ కూడా కనీసం ప్రభావం చూపలేదు. ఆస్ట్రేలియా కోల్పోయిన తొలి 6 వికెట్లలో 5 బుమ్రానే పడగొట్టం విశేషం. ఆసీస్ బ్యాటర్లు బుమ్రా బౌలింగ్?లో భారీ షాట్లకు పోకుండా జాగ్రత్తగా ఆడుకుంటూ, మిగత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. దీంతో ఆసీస్? తొలి ఇన్నింగ్స్?లో భారీ స్కోర్ సాధించింది. అయితే ఆ మ్యాచ్‌లో వర్షం కలిసొచ్చి మ్యాచ్ డ్రా గా ముగిసింది. దీంతో సిరీస్? 1-1తో సమంగా ఉంది. కాగా, మెల్?బోర్న్ వేదికగా జరగనున్న నాలుగో మ్యాచ్?లో పేస్?కు అనుకూలించే పిచ్?ను బుమ్రా బౌలింగ్ దళం ఎలా ఉపయోగించుకుంటుందన్నది కీలకం. బుమ్రా ఉత్తమ ప్రదర్శన చేస్తాడనడంలో ఎవరికీ డౌట్ లేదు. అయితే మిగతా పేసర్లు మరో ఎండ్‌లో అతడిని సహకరిస్తే, ఆసీస్ బ్యాటర్లకు చెక్ పెట్టొచ్చు. ముఖ్యంగా హెడ్?ను కంట్రోల్ చేయాలి. అతడిని మాటలతో రెచ్చగొడుతున్న సిరాజ్, బౌలింగ్?లో మాత్రం ప్రభావం చూపట్లేదు. అయితే మెల్‌బోర్న్ పిచ్ అతడికి సహకరించవచ్చు. ఇక్కడ అతడు విజృంభిస్తే భారత్‌కు తిరుగుండదు. ప్రస్తుత సిరీస్?లో బుమ్రా 21 వికెట్లతో టాప్?లో కొనసాగుతుండగా, మిగిలిన టీమ్‌ఇండియా బౌలర్లలో 3 మ్యాచ్‌ల్లో సిరాజ్ 13 వికెట్లు, 2 మ్యాచ్‌ల్లో హర్షిత్ రాణా 4 వికెట్లు, ఒక మ్యాచ్ ఆడిన ఆకాశ్ దీప్ 2 వికెట్లు పడగొట్టాడు. అంటే ఈ ముగ్గురి వికెట్లు కలిపినా 19 మాత్రమే అవుతాయి. దీన్ని బట్టే బుమ్రా టీమ్‌ఇండియాకు ఎంత కీలకంగా మారాడో అర్థం చేసుకోవచ్చు. అయితే టీమ్‌ఇండియా బౌలింగ్ దళంలో అతడికి సహకారం కరవైంది. జట్టులో మిగతా బౌలర్ల నుంచి బుమ్రాకు ఎలాంటి సహకారం అందడం లేదు. మరి సిరీస్ గమనాన్ని నిర్దేశించే నాలుగో టెస్టులో అయినా సహచర బౌలర్లు పేస్ దళపతికి అండగా నిలుస్తారా? అనేది అభిమానల్లో ఆందోళన కలిగిస్తోంది.

బాక్సింగ్ డే టెస్ట్ కోసం భారత తుది జట్టు(అంచనా)

యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్, హర్షిత్ రాణా/మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా .


# టీమ్‌ఇండియా మహిళల విజయఢంకా

- వెస్టిండీస్?తో రెండో వన్డేలో భారత్ విజయం
- యంగ్ బ్యాటర్ హర్లీన్ డియోల్ సూపర్ సెంచరీ
- మూడు వన్డేల సిరీస్? భారత్ వశం



వెస్టిండీస్?తో జరుగుతున్న వన్డే సిరీస్?లో టీమ్‌ఇండియా మహిళలు వరుసగా రెండో విజయం నమోదు చేశారు. రెండో వన్డేలో భారత్ ఏకంకా 115 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్? 358-5 స్కోర్ నమోదు చేసింది. ఇక భారీ లక్ష్య ఛేదనలో విండీస్? కూడా పోరాడింది. 46.2 ఓవర్లలో 243 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హేలీ మ్యాథ్యూస్ (106 పరుగులు) సెంచరీతో రాణించినా, మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించలేదు. టీమ్‌ఇండియాలో ప్రియా మిశ్ర 3, దీప్తి శర్మ, టిటాస్ సాధు, ప్రతికా తలో 2, రేణుకా సింగ్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 358-5 పరుగులు చేసింది. యంగ్ బ్యాటర్ హర్లీన్ డియోల్ (115 పరుగులు, 103 బంతుల్లో 16 ఫోర్లు) సూపర్ సెంచరీ సాధించింది. మూడో స్థానంలో వచ్చిన హర్లీన్ బౌలర్లపై విరుచుకుపడింది. ఎడాపెడా బౌండరీలు బాదేసి విండీస్ బౌలర్లను బెంబేలెత్తించింది. ఓపెనర్లు స్మృతి మంధాన (53 పరుగులు: 47 బంతుల్లో, 7%ఇ4, 2ఇ%6), ప్రతీకా రావల్ (76 పరుగులుబీ 86 బంతుల్లో 10%ఇ4, 1ఇ%6 సిక్స్), జెమీమా రోడ్రిగ్స్ (52 పరుగులు బీ 36 బంతుల్లో 6%ఇ4, 2ఇ%6) ముగ్గురు హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (22 పరుగులు) పరుగులు చేసింది. దీంతో భారత్ భారీ స్కోర్ సాధించింది. అయితే వన్డేల్లో భారత్ 350కిపైగా స్కోరు చేయడం ఇది రెండోసారి. 2022లో ఐర్లాండ్‌పై కూడా సరిగ్గా 358-5 స్కోరు చేసింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్?ను భారత్ మరో మ్యాచ్ మిగిలుండగానే 2- 0తో దక్కించుకుంది. తొలి మ్యాచ్?లో భారత్ 211 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. కాగా, డిసెంబర్ 27న ఇరుజట్ల మధ్య వడొదర వేదికగా మూడో వన్డే జరగనుంది.

# అర్జున్ టెండూల్కర్ అరుదైన ఘనత



**వైట్‌బాల్ క్రికెట్‌లో 50 వికెట్ల మైలురాయికి చేరువ**

టీమిండియా క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో 50 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో గోవాకు ప్రాతినిథ్యం వహిస్తున్న అర్జున్ టెండూల్కర్.. ఒడిశాతో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. తద్వారా వైట్ బాల్ క్రికెట్‌లో అర్జున్ టెండూల్కర్ 50 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. 2021లో ముంబై తరఫున దేశవాళీ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన అర్జున్ టెండూల్కర్ 41 వైట్ బాల్ మ్యాచ్‌ల్లో 51 వికెట్లు పడగొట్టాడు. 17 లిస్ట్ ఏ మ్యాచ్‌లో ఈ లెఫ్టార్మ్ పేసర్ 24 మంది బ్యాటర్లను ఔట్ చేశాడు. 24 టీ20ల్లో 27 వికెట్లు పడగొట్టాడు. దేశవాళీ క్రికెట్‌లోకి రాకముందు అర్జున్ టెండూల్కర్ ముంబై తరఫున జూనియర్ లెవెల్ క్రికెట్ ఆడాడు. అండర్ 19 జట్టుకు కూడా ప్రాతినిథ్యం వహించాడు. 2022/23 రంజీ సీజన్‌కు ముందు అర్జున్ టెండూల్కర్ ముంబై నుంచి గోవాకు మారాడు. గోవా తరఫునే లిస్ట్-ఏతో పాటు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. అరంగేట్ర ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లోనే అర్జున్ టెండూల్కర్ సెంచరీతో సత్తా చాటాడు.

17 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో అర్జున్ టెండూల్కర్ 37 వికెట్లు పడగొట్టాడు. రంజీ ట్రోఫీలో ఒకసారి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. అతని తండ్రి సచిన్ టెండూల్కర్ 310 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 71 వికెట్లు పడగొట్టాడు. కానీ ఒక్కసారి కూడా ఐదు వికెట్ల ఘనతను అందుకోలేదు.

ఐపీఎల్ 2025 మెగా వేలంలో అర్జున్ టెండూల్కర్‌ను ముంబై ఇండియన్స్ అతని కనీస ధర రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది. 2021లో ముంబై ఇండియన్స్ జట్టులో చేరిన అర్జున్ టెండూల్కర్ ఐపీఎల్ 2023లో అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడి మూడు వికెట్లు పడగొట్టాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609